# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.24-06-2025 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 05-06-2025. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/1- ది.25-03-2025 మంగళవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/2- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో ఉన్న JAMAC గృహాల సముదాయం APIIC – IALA జవహర్ ఆటో నగర్, విజయవాడ వారి పరిధి లోకి వస్తుంది. JAMAC గృహాల సముదాయం యాజమానుల అసోసియేషన్ వారు కమిషనర్ APIIC – IALA జవహర్ ఆటోనగర్, విజయవాడ వారికి వారి 485 ఇళ్లకు సుమారుగా 2500 మంది జనాభా ఉన్న దానికి మంచి నీరు ఇవ్వవలసినదిగా ది.28.11.2024 లేఖ ద్వారా కోరియున్నారు.

ప్రస్తుతం JAMAC గృహాల సముదాయం బోర్ వెల్స్ ద్వారా నీరు వాడుచున్నారు. బోర్ వెల్స్ నీరు పరీక్షించగా నీటిలో రసాయనాలు IS 10500-2012 కోడ్ లో ఉండవలిసిన మోతాదు కన్నా ఎక్కువగా ఉన్నవి. దాని వల్ల అక్కడ నివాసం ఉన్న వారికి ఆరోగ్య సమస్యలు వచ్చుచున్నవి.ఆ కారణముగా వారు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు మంచి నీరు ఇవ్వవలసినదిగా కోరియున్నారు. అక్కడ నివసించు వారు మధ్య తరగతి వారు నివశించుటవలన తమ అపార్టుమెంట్ పక్కన ఉన్న కాలనీ లకు విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ వారు ఏ విధముగా నీటి పన్ను విధించుచున్నారో, అదే విధముగా తమకు కూడా నీటి పన్ను విధించి త్వరగా మంచి నీటి సరఫరా చేయవలసినదిగా కోరియున్నారు.

కమిషనర్ APIIC – IALA జవహర్ ఆటోనగర్, విజయవాడ వారు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారికి లెటర్ ద్వారా JAMAC గృహాల సముదాయం కి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వారు నీరు అందించవలసినదిగా కోరి యున్నారు.

APIIC – IALA (ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) 2003 లో నోటిఫికేషన్ ద్వారా కొన్ని హక్కులు కల్పిస్తూ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్ ద్వారా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థగా నోటిఫై చేయడం జరిగినది. JAMAC గృహాల సముదాయం 11 వ డివిజన్ లో భాగంగా వున్నది.

JAMAC గృహాల సముదాయమునకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా త్రాగు నీరు అందించుటకుగాను ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి వారు Memo No.2669993/BUD.1/2025, తేది.11.01.2024 ద్వారా వారి ఆమోదం తెలియపరచుచు కౌన్సిల్ వారి అనుమతితో Go.Ms.No.159-dt.17.5.2018 ప్రకారం పన్ను విధానమును స్థిరీకరించవలసినదిగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారిని ఆదేశించియున్నారు.

కావున ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ వారి మెమో అనుసరించి JAMAC గృహాల సముదాయానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయుటకు ఆమోదము కొరకు ప్రతిపాదనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.EE-3/102597/2018)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.613, తేది.25-03-2025 నందు వాయిదా వేయడమైనది)***

4/4- విజయవాడ నగర పాలక సంస్థ నందు FSSAI వారు తెలిపిన Standard Operating Procedure on Modernization of Food streets నిబంధనలకు లోబడి సర్కిల్-3 పరిధిలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (New GGH) వద్ద ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయుటకు కమీషనర్, నగరపాలక సంస్థ వారు తెలిపియున్నారు.

FSSAI వారు తెలిపిన Standard Operating Procedure on Modernization of Food streets నిబంధనలకు లోబడి ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయడమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development of Food Street at New GGH of Circle-III Area in VMC. | 195.00 |

పైన తెలిపిన రూ.195.00 లక్షల అంచనా విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయవలసి యున్నది.

ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (New GGH) వద్ద ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటు చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.195.00 లక్షలకు పరిపాలన ఆమోదము కొరకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు గౌరవ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PD-III (Parks) – 104919/2025)

***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.642, తేది.25-03-2025 నందు వాయిదా వేయడమైనది)***

5/5- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పలు సంస్థలు ఏర్పాటు చేసిన అడ్వర్ టైజ్ మెంట్ హోర్డింగులు / బోర్డుల యొక్క ప్రకటనల పన్నును 2002-2003 సంవత్సరము వరకు నగరపాలక సంస్థ చట్టము, సెక్షన్ 197,420,421 మరియు 622 లోని ప్రోవిజన్స్ ను అనుసరించి వసూలు చేయుట జరిగినది. సదరు ప్రకటనలపన్నును 2002-03 సంవత్సరము నుండి 2017-18 వరకు ప్రైవేట్ ఏజెన్సీలవారు వసూలు చేయుట జరిగినది. అయితే 2018వ సంవత్సరం నందు గౌరవనీయ హై కోర్టు వారు WP No. 41898/2018 dt. 20-11-2018 నందు ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా పన్ను వసూలు చేయరాదని ఆదేశాలు జారీ చేసియున్నారు.

తదుపరి 2016వ సంవత్సరమునందు భారత ప్రభుత్వము వారిచే ప్రవేశపెట్టబడిన GST విధానమునందు మునిసిపల్ చట్టము-1955 లోని సెక్షన్ 197 (1) (i) (f) లో ఉన్న ప్రకటనల పన్ను అను పదమును తొలిగించిన కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు జారీచేసిన చట్టము నెం.9/2020 నందు మున్సిపల్ కార్పోరేషన్ చట్టం-1955 నందు సెక్షన్ 420 మరియు 421లలోని "ప్రకటన" అను పదమును "డిస్ ప్లే డివైజ్" గా సవరణ చేసియున్నారు.

తదుపరి మున్సిపల్ కార్పోరేషన్ చట్టం-1955 నందలి సెక్షన్ 420, 421 మరియు 622 లకు లోబడి బహిరంగ ప్రదేశములనందు వాణిజ్య సంబందిత ప్రకటనలు ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ వారిచే నిర్ధారించిన రేట్లు, షరతులకు లోబడి అనుమతి ఇవ్వవలసి యున్నందున 3 పర్యాయములు కౌన్సిల్ వారు ఈ క్రింది విధముగా తీర్మానములు చేసియున్నారు.

1. కౌన్సిల్ వారి తీర్మానము నెం.48, తేది.30-10-2019 ద్వారా అనధికారికముగా ఏర్పాటు చేసిన బోర్డుల విషయమై పెనాల్టీగా రూ.5,000/-లు వసూలు చేయుటకు మరియు బోర్డు సైజును బట్టి అడ్వర్ టైజ్ మెంట్ పన్నును 2010-2011 సంవత్సరములో నోటిఫై చేసిన ప్రకారము 2018-19 సంవత్సరము నుండి వసూలు చేయుటకుగాను ఆమోదించినారు.

2. కౌన్సిల్ వారి తీర్మానము నెం.64, తేది.30-10-2019 ద్వారా మునిసిపల్ చట్టము-1955లోని సెక్షన్ 197, 198 మరియు 420ల ననుసరించి నగరపాలకసంస్థ పరిధిలోని రోడ్ల ప్రక్కన ప్రదర్శించే అడ్వర్ టైజ్ మెంట్ల బోర్డులు/హోర్డింగులు/ ఆర్చీలు/ ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డులను ప్రదర్శించినందుకు గాను ఈదిగువ రేట్లను 2018-19 ఆర్ధికసంవత్సరము నుండి సదరు అడ్వర్టైజ్మెంట్ ఏజెంట్ల నుండి అద్దె రూపములో వసూలు చేయుటకు ఆమోదించడమైనది.

3. కౌన్సిల్ వారి తీర్మానము నెం.134, తేది.12-02-2020 ద్వారా నగరమునందు వివిధ ప్రాంతములనందు ఏర్పాటు చేయబడిన అడ్వర్టైజ్మెంట్ బోర్డులు కూలిపోయి ప్రాణ నష్టం జరిగిన సంఘటనల దృష్ట్యా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అనధికారముగా ఉన్న అడ్వర్ టైజ్ మెంట్ బోర్డులను నియంత్రించుటకు, తగుచర్యలు తీసుకొనుటకు గాను జరిమానా మరియు ఆక్రమణ రుసుముగా అనధికార హోర్డింగ్ బోర్డులకు సంబంధించి 2.5 చ.మీ. లోపు గల ప్రతి హోర్డింగు/బోర్డుకు రూ.8,000/-లు చొప్పున ప్రతి అదనపు 2.5 చ.మీ. బోర్డు విస్తీర్ణము గల బోర్డుకు రూ.8,000/- చొప్పున పెంచుతూ మరియు లైటింగ్ ఉన్న బోర్డు మరియు హోర్డింగ్ లకు రూ.100/- అదనపు రుసుము విధిస్తూ రూ.2,00,000/- వరకు జరిమానా మరియు ఆక్రమణ పన్ను క్రింద వసూలు చేయుటకు గాను ఆమోదించడమైనది.

పైన తెలిపిన మూడు తీర్మానముల వలన “డిస్ ప్లే డివైజ్” ఫీజు వసూలు చేయు విషయమునందు కొంత ఇబ్బందికరముగా ఉండి యున్నందున, దీనిపై షుమారు 8 అడ్వర్ టైజ్ మెంట్ ఏజన్సీలు వారు, WP No. 22248/2020, WP No. 25469/2021, WP No. 26506/2021, WP No. 3131/2022, WP No. 29635/2023, ద్వారా గౌరవనీయ హై కోర్టును ఆశ్రయించి “డిస్ ప్లే డివైజ్” ఫీజును చెల్లించుట నిలుపుదల చేసినారు మరియు దీనివలన మిగిలిన అడ్వర్ టైజ్ మెంట్ ఏజన్సీలు నుండి “డిస్ ప్లే డివైజ్” ఫీజు వసూలు చేయుట కొంత ఇబ్బందికరముగా ఉన్నది.

పైన పేర్కొన్న అంశాలను దృష్టిలో ఉంచుకొని, డిస్ ప్లే డివైజ్ ల ఏర్పాటు చేయటకు గాను అనుమతి ఫీజును సమర్ధవంతంగా వసూలు చేయుటకు ఈ క్రింది ప్రతిపాదనలు U/s. 420, 421 & 622 of APMC Act 1955 లోబడి కౌన్సిల్ ముందుంచడమైనది.

ప్రైవేటు యాజమాన్యపు స్థలములలో, భవనముల పైన, వాహనాలపైన మరియు ఇతరత్రా వాణిజ్య సంబందిత ప్రకటనలును బహిరంగ ప్రదేశములనందు ఏర్పాటు చేసిన యెడల ఈ క్రింది తెలిపిన రేట్లు అనుమతి ఫీజు రూపంలో దరఖాస్తు సమర్పించినప్పుడు గాని, రెన్యువల్ దరఖాస్తు సమర్పించినప్పుడు గాని, అనుమతి ఇచ్చినప్పుడు గాని వసూలు చేయు ప్రాతిపదికన ఆమోదము కొరకు ఉంచడమైనది. ఈ అనుమతి ఫీజులు ఇప్పటికే ప్రైవేట్ మరియు పబ్లిక్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బోర్డులకు వర్తించుటకు గాను

| వరుస సంఖ్య | బోర్డుల స్వభావం | యూనిట్ | “ఎ” తరగతి రోడ్లు | “బి” తరగతి రోడ్లు | “సి” తరగతి రోడ్లు |
|---|---|---|---|---|---|
| 1 | హోర్డింగ్‌లు, బస్ షెల్టర్‌లు, పోల్ బోర్డులు, పోల్ యాడ్‌లు, డైరెక్షన్ బోర్డులు, ఇతర స్తంభాలపై డిస్‌ప్లే డివైస్ బోర్డులు, బోర్డులు, ప్రజశ్రేయస్సు సంబంధించిన బోర్డులకు (సంవత్సరానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 2482.00 | 2234.00 | 1985.00 |
| 2 | గ్లౌ సైన్స్ (సంవత్సరానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 2187.00 | 1896.00 | 1748.00 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | నియాన్ సైన్స్ (సంవత్సరానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 4374.00 | 3788.00 | 3497.00 |
| 4 | రొటేటింగ్ విజన్స్ (సంవత్సరానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 19471.00 | 16689.00 | 15172.00 |
| 5 | ఎలక్ట్రానిక్ మీడియా డిస్ప్లే బోర్డులు (సంవత్సరానికి) చదరపు మీటరుకు | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 32072.00 | 32072.00 | 32072.00 |
| 6 | ఆర్చ్ (సంవత్సరానికి) | ప్రతి ఒక్కింటికి | 297733.00 | 248111.00 | 225556.00 |
| 7 | తాత్కాలిక ఆర్చ్ (నెలకి) | ప్రతి ఒక్కింటికి | 74434.00 | 59545.00 | 49622.00 |
| 8 | ట్రాఫిక్ గొడుగులు (వారానికి) | ప్రతి ఒక్కింటికి | 600.00 | 500.00 | 400.00 |
| 9 | రోడ్ షోలు (రోజుకి) | ప్రతి ఒక్కింటికి | 3000.00 | 2400.00 | 1800.00 |
| 10 | మొబైల్ మీడియా బోర్డులు (వారానికి) | చదరపు మీటరుకు మరియు అందలి భాగమునకు | 1823.00 | 1580.00 | 1470.00 |
| 11 | ఇన్ఫ్లేటెడ్ వస్తువులు (బెలూన్స్ మొదలయినవి) (నెలకి) | ప్రతి ఒక్కింటికి | 24810 | 24810 | 24810 |

1. అదే విధముగా పైన తెలిపిన డిస్ ప్లే డివైజ్ బోర్డులు లైటింగ్లతో ఏర్పాటు చేసిన యెడల పైన తెలిపిన రుసుమునకు అదనంగా 100% రుసుము వసూలు చేయుటకుగాను (గ్లో సైన్స్, నియాన్ సైన్స్, ఎలక్ట్రానిక్ మీడియా మినహా)

2. పబ్లిక్ సంబంధిత స్థలములలో అనగా అభ్యంతరములేని రోడ్డు మార్జిన్లలో, ప్రభుత్వ స్థలములలో, ప్రభుత్వ కార్యాలయములలో, వాహనాలపైన మరియు ఇతరత్రా., బహిరంగ ప్రదేశములనందు వాణిజ్య సంబందిత ప్రకటనలు ఏర్పాటు చేసిన యెడల పైన తెలిపిన రుసుమునకు అదనంగా 25% రుసుము వసూలు చేయుటకు గాను (ట్రాఫిక్ గొడుగులు, రోడ్ షోలు మినహా)

3. అర్జీదారు క్రొత్తగా/రెన్యువల్ దరఖాస్తు చేయునప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 1,000/-లు చొప్పున మరియు 10 బోర్డులకు మించి ఉన్నయెడల బోర్డు ఒక్కింటికి అదనముగా రూ.100/- చొప్పున ఏకమొత్తముగా వెంటనే చెల్లించుటకు గాను

4. ఏజెన్సీలు/వ్యాపారసంస్థలు ప్రతి ఆర్థిక సంవత్సరము రిజిస్ట్రేషన్ రెన్యువల్ తప్పనిసరిగా చేయించుకొనవలసినదిగానూ, అట్లు రెన్యువల్ చేయించుకొనని యెడల అట్టి బోర్డులను అనధికార బోర్డులుగా పరిగణించబడుటకు గాను

5. అభ్యంతరములేని స్థలముల నందు అనుమతి లేకుండా ఏర్పాటు చేసినటువంటి డిస్ ప్లే డివైజ్ బోర్డులను అనధికార బోర్డులుగా గుర్తించి పైన పేర్కొన్న రేట్లతో 200% రుసుమును పెనాల్టీగా విధిస్తూ నోటీసు జారీ చేయుటకు మరియు నోటీసు జారీ చేసిన తేదీ మొదలు 15 రోజులు లోపు అపరాధ రుసుము చెల్లించని యెడల అట్టి బోర్డులను తొలగించి స్వాధీనపరచుటకుగాను

6. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిచే జారీచేయబడిన Roc.No.21030/462/2024/P, తేదీ.09/08/2024 మెమో ప్రకారము సెంట్రల్ మీడియాన్స్ మరియు ముఖ్య ప్రదేశములనందు ఫ్లెక్సీలను, బేనర్లను పూర్తిగా నిషేదించడమైనది.
7. నగరములో ఉన్న రోడ్లను ఎ, బి మరియు సి తరగతులుగా విభజించి క్రింది తెలిపిన విధముగా పేర్కొనడమైనది.

**<u>“ఎ” తరగతి రోడ్లు :</u>**

| వరుస సంఖ్య | రోడ్డుపేరు |
|---|---|
| 1 | మహాత్మాగాంధీ రోడ్డు (పోలీస్ కంట్రోల్ రూమ్ – ఆటోనగర్ బస్ స్టాండ్) |
| 2 | ఏలూరు రోడ్డు (పాత బస్ స్టాండ్ – రామవరప్పాడు రింగ్ ) |
| 3 | బి. ఆర్. టి. యస్. రోడ్డు (మీసాల రాజారావు బ్రిడ్జ్ – ఏలూరు రోడ్డు ) |
| 4 | బైపాస్ రోడ్డు ( అంబేద్కర్ రోడ్డు – గొల్లపూడి Y జంక్షన్) |
| 5 | నున్నరోడ్డు ( బుడమేరు వంతెన – కుందా వారి కండ్రిక) |
| 6 | నేషనల్ హైవే (భవానిపురం – రామవరప్పాడురింగ్) |
| 7 | కెనాల్ రోడ్డు ( బ్రాహ్మణ వీధి – పండిట్ నెహ్రూ బస్ స్టేషన్) |

**<u>“బి” తరగతి రోడ్లు :</u>**

| వరుస సంఖ్య | రోడ్డు పేరు |
|---|---|
| 1 | యనమలకుదురు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు - బందరు కాలువ ) |
| 2 | డొంక రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు - బందరు కాలువ ) |
| 3 | కృష్ణవేణి స్కూల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు - బందరు కాలువ ) |
| 4 | నిర్మల కాన్వెంట్ రోడ్డు ( నేషనల్ హైవే - మహాత్మా గాంధీ రోడ్డు) |
| 5 | పంటకాలువ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు ) |
| 6 | హై స్కూల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – గురునానక్ కాలనీ రోడ్డు) |
| 7 | ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – మహానాడు రోడ్డు ) |
| 8 | గురునానక్ రోడ్డు (నేషనల్ హైవే - ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు) |
| 9 | ఫన్ టైమ్ క్లబ్ రోడ్డు (గురునానక్ రోడ్డు - పంటకాలువ రోడ్డు) |
| 10 | మహానాడు రోడ్డు (నేషనల్ హైవే - ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు) |
| 11 | భారతి నగర్ మెయిన్ రోడ్డు (నేషనల్ హైవే – హెచ్. టి.లైన్ రోడ్డు ) |
| 12 | డి.వి.మ్యానర్ రోడ్డు /టిక్కిల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు– ఎ.యస్.రామారావు రోడ్డు ) |
| 13 | వై.వి.రావు హాస్పిటల్ రోడ్డు / పి.వి.పి రోడ్డు (ఎ.యస్.రామారావు రోడ్డు – బందరు కాలువ) |
| 14 | వెటర్నిటీ హాస్పిటల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు - బందరు కాలువ) |
| 15 | పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు (టిక్కిల్ రోడ్డు - నేషనల్ హైవే) |
| 16 | 5 నెంబర్ బస్ రూట్/ఎ.యస్.రామారావు రోడ్డు (వేముల శ్యామలాదేవి రోడ్డు – ఐ.టి.ఐ రోడ్డు) |
| 17 | ఐ.టి.ఐ రోడ్డు (ఎ.యస్.రామారావు రోడ్డు - నేషనల్ హైవే) |
| 18 | లయోలా కాలేజ్ రోడ్డు (నేషనల్ హైవే – క్రీస్తురాజపురం రోడ్డు ) |
| 19 | క్రీస్తురాజపురం రోడ్డు (ఐ.టి.ఐ రోడ్డు - ఏలూరు రోడ్డు) |
| 20 | ఎన్.టి.ఆర్ దంత వైద్యశాల దక్షిణవైపు రోడ్డు (క్రీస్తురాజపురం రోడ్డు - నేషనల్ హైవే) |
| 21 | వాటర్ టాంక్ రోడ్డు/ విశాలాంధ్ర రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు –ఏలూరు రోడ్డు) |
| 22 | వేముల శ్యామలాదేవి రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 23 | డోర్నకల్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 24 | శైలజ హాస్పిటల్ రోడ్డు (విశాలాంధ్ర రోడ్డు - ఎ.యస్.రామారావు రోడ్డు) |
| 25 | నక్కలు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 26 | బీసెంట్ రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు –రైవస్ కాలువ ) |
| 27 | మ్యూజియం రోడ్డు ( మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు ) |
| 28 | రాజగోపాలాచారి వీధి/బంకింగ్ హం పోస్ట్ ఆఫీసు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 29 | ఆలిబేగ్ వీధి (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 30 | దూబగుంట వారి వీధి (గోపాలరెడ్డి రోడ్డు – ఏలూరు రోడ్డు ) |

| | |
|---|---|
| 31 | అట్లూ రత్తయ్య వీధి (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 32 | శివాలయం వీధి (మహాత్మా గాంధీ రోడ్డు – ఏలూరు రోడ్డు) |
| 33 | గోపాలరెడ్డి రోడ్డు (ఏలూరు రోడ్డు - వేముల శ్యామలాదేవి రోడ్డు) |
| 34 | కాళేశ్వర రావు రోడ్డు (రాజగోపాలాచారి వీధి- వేముల శ్యామలాదేవి రోడ్డు) |
| 35 | ప్రకాశం రోడ్డు (ఏలూరు రోడ్డు - వేముల శ్యామలాదేవి రోడ్డు) |
| 36 | లెనిన్ సెంటర్ రోడ్డు (ఏలూరు రోడ్డు -బిసెంట్ రోడ్డు) |
| 37 | కొత్తవంతెన రోడ్డు ( రైవస్ కాలువ – ఏలూరు రోడ్డు ) |
| 38 | అల్లూరి సీతారామరాజు రోడ్డు ( రైవస్ కాలువ – ఏలూరు రోడ్డు ) |
| 39 | ఐ.ఆర్.ఆర్ (బై పాస్ రోడ్డు – నున్న రోడ్డు ) |
| 40 | ఐ.ఆర్.ఆర్ (నున్న రోడ్డు – రామవరప్పాడు రింగ్ ) |
| 41 | కార్మెల్ నగర్ 120 అడుగుల రోడ్డు (ఏలూరు రోడ్డు - ఐ.ఆర్.ఆర్ ) |
| 42 | మధురానగర్ రోడ్డు (బి.ఆర్.టి.యస్.రోడ్డు–ఏలూరు కాలువ ) |
| 43 | భగత్ సింగ్ రోడ్డు (బి.ఆర్.టి.యస్.రోడ్డు– బుడమేరు వంతెన ) |
| 44 | సాంబమూర్తి రోడ్డు ( కెనాల్ రోడ్డు - బి.ఆర్.టి.యస్.రోడ్డు ) |
| 45 | ఎన్.ఆర్.పి రోడ్డు ( శివరావు వీధి – తాలూకా ఆఫీసు రోడ్డు ) |
| 46 | ఆంధ్ర రత్న రోడ్డు (జి.యస్ రాజు రోడ్డు – బావాజీపేట 2 వ వీధి ) |
| 47 | జ్ఞానోలీవ్ వీధి (జి.యస్ రాజు రోడ్డు- బి.ఆర్.టి.యస్.రోడ్డు ) |
| 48 | ఏలూరు లాకులు రోడ్డు/తాలూకా ఆఫీసు రోడ్డు(జి.యస్ రాజు రోడ్డు - బిసెంట్ రోడ్డు) |
| 49 | అచ్యుత రామయ్య వీధి(ఏలూరు రోడ్డు - జి.యస్ రాజు రోడ్డు ) |
| 50 | శ్రీ పాద హోటల్ రోడ్డు (జి.యస్ రాజు రోడ్డు - సాంబమూర్తి రోడ్డు ) |
| 51 | జింఖానా గ్రౌండ్ ప్రక్కన రోడ్డు (జి.యస్ రాజు రోడ్డు - సాంబమూర్తి రోడ్డు ) |
| 52 | జి.యస్ రాజు రోడ్డు ( కెనాల్ రోడ్డు - భగత్ సింగ్ రోడ్డు ) |
| 53 | సి.కె రెడ్డి రోడ్డు ( వి.యం.సి. వెహికల్ డెపో – బుడమేరు వంతెన ) |
| 54 | బి.ఆర్.పి రోడ్డు ( కెనాల్ రోడ్డు – గణపతి రావు రోడ్డు ) |
| 55 | నెహ్రూ రోడ్డు ( కెనాల్ రోడ్డు – గణపతి రావు రోడ్డు ) |
| 56 | భావన్నారాయన వీధి (బి.ఆర్.పి రోడ్డు – 1 టౌన్ మెయిన్ బజార్) |
| 57 | గణపతి రావు రోడ్డు (బి.ఆర్.పి రోడ్డు - కె. టి. రోడ్డు ) |
| 58 | బ్రాహ్మణ వీధి (కెనాల్ రోడ్డు – గణపతి రావు రోడ్డు ) |
| 59 | 1 టౌన్ మెయిన్ రోడ్డు (కెనాల్ రోడ్డు – గణపతి రావు రోడ్డు ) |
| 60 | 1 టౌన్ శివాలయం వీధి (బి.ఆర్.పి రోడ్డు - బ్రాహ్మణ వీధి ) |
| 61 | పులిపాటి వారి వీధి (బి.ఆర్.పి రోడ్డు – 1 టౌన్ మెయిన్ బజార్) |
| 62 | జెండాచెట్టు వీధి /సుబ్బరామయ్య వీధి (బి.ఆర్.పి రోడ్డు - 1 టౌన్ మెయిన్ బజార్ ) |
| 63 | ఆర్. ఆర్. అప్పరావు వీధి (నెహ్రూ రోడ్డు - 1 టౌన్ మెయిన్ బజార్ ) |
| 64 | పార్క్ రోడ్డు (నెహ్రూ రోడ్డు - 1 టౌన్ మెయిన్ బజార్ ) |
| 65 | గాంధీనగర్ రోడ్డు (జి.యస్ రాజు రోడ్డు - సాంబమూర్తి రోడ్డు ) |
| 66 | నర్రా వారి వీధి (జి.యస్ రాజు రోడ్డు - సాంబమూర్తి రోడ్డు ) |
| 67 | పాపయ్య వీధి (జి.యస్ రాజు రోడ్డు - తాలూకా ఆఫీసు రోడ్డు ) |
| 68 | కె.టి రోడ్డు (గణపతి రావు రోడ్డు - ఐ.ఆర్.ఆర్ ) |
| 69 | యర్రకట్ట రోడ్డు ( సి. కె రెడ్డి రోడ్డు - కె.టి రోడ్డు ) |
| 70 | అంబేద్కర్ రోడ్డు ( నేషనల్ హైవే - బైపాస్ రోడ్డు ) |
| 71 | ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్డు/జోజినగర్ రోడ్డు (నేషనల్ హైవే - కబేళా రోడ్డు ) |
| 72 | స్వాతి రోడ్డు (నేషనల్ హైవే - కబేళా రోడ్డు ) |
| 73 | వేంకటేశ్వర పౌండ్రీ రోడ్డు (నేషనల్ హైవే - కబెళా రోడ్డు ) |
| 74 | కబేళా రోడ్డు (ఐ.ఆర్.ఆర్ - వేంకటేశ్వర పౌండ్రీ రోడ్డు) |
| 75 | నందమూరి నగర్ 100 అడుగుల రోడ్డు (నున్న రోడ్డు - ఐ.ఆర్.ఆర్ ) |

**<u>"సి" తరగతి రోడ్లు :</u>**

మిగిలిన (ఎ మరియు బి తరగతికి చెందని) రోడ్లులన్నియు సి తరగతి రోడ్లులుగా పరిగణించ బడును.

పై అంశములు ఆమోదము కొరకు, ఆమోదము పిదప 15 రోజుల వరకు ప్రజల ద్వారా అభ్యంతరములను స్వీకరించి, అలా వచ్చిన అభ్యంతరములను పరిగణన లోనికి తీసుకొని తదనుగుణముగా మార్పులు, చేర్పులు చేసి గెజెట్ నోటిఫికేషన్ జారీచేయుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.G1-119463/2024 -- E.No.73841)
***(కౌన్సిల్ వారి తీర్మానము నెం.645, తేది.25-03-2025 నందు వాయిదా వేయడమైనది)***

6/6- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 37వ డివిజన్ నందు వినాయక టెంపుల్ నుండి లో బ్రిడ్జి పంప్ హౌస్ వరకు విస్తరించిన 900 మిల్లీమీటర్ల వ్యాసం గల ప్రీ-స్ట్రెస్డ్ కాంక్రీట్ (PSC) పపింగ్ మెయిన్ పైప్‌లైన్ గతంలో వేసి ఉన్నారు. ఈ పైప్‌లైన్‌లో తరచు నీటి లీకేజ్ ఏర్పడుతుంది. పైప్‌లైన్‌కు దీర్ఘకాలంగా సాగిన వినియోగం వలన భౌతికంగా దెబ్బతినడం (వేర్ అండ్ టియర్) మరియు అదే ఈ లీకేజీకి ప్రధాన కారణంగా గుర్తించబడింది. కాలక్రమేణా పైప్‌లైన్ యొక్క నిర్మాణ సంబంధిత బలహీనత పెరిగింది, తద్వారా తరచుగా లీకేజీలు మరియు నిర్వహణలో సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితి ఆపరేషన్ సామర్థ్యాన్ని ప్రభావితం చేయడమే కాక, నీటి నష్టానికి దారితీసింది.

ప్రస్తుతం ఉన్న PSC పైప్‌లైన్‌ను డక్టైల్ ఐరన్ (DI) పైప్‌లైన్‌తో భర్తీ చేయాలని ఉన్నత అధికారులు ప్రతిపాదించారు. DI పైపులు మెరుగైన దృఢత్వం, అద్భుతమైన తుప్పు నిరోధకత మరియు దీర్ఘకాలిక సేవా జీవితం కలిగి ఉంటాయి. DI పైపుల అమలు వల్ల ఆపరేషన్ పరంగా స్థిరత్వం మెరుగవుతుంది, నిర్వహణ అవసరాలు మరియు ఖర్చులు తగ్గుతాయి, మరియు ప్రజలకు స్థిరమైన, నిరంతరమైన, విశ్వసనీయమైన నీటి సరఫరా కల్పించబడుతుంది.

కావున ఉన్నత అధికారులు ఆదేశించిన ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024 -25 రేట్ల ప్రకారము రూ.96.31 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో 37వ డివిజన్ నందు వినాయక టెంపుల్ నుండి లో బ్రిడ్జి పంప్ హౌస్ వరకు ఉన్న 900 మిమీ వ్యాసం గల ప్రస్తుత ప్రీ-స్ట్రెస్డ్ కాంక్రీట్ (PSC) పంపింగ్ మెయిన్ పైప్‌లైన్‌ను కొత్త డక్టైల్ ఐరన్ (DI) పైప్‌లైన్‌తో మార్పు చేయడం కొరకు. పొడవు = 500.00 మీటర్లు. | 96.31 |
| | మొత్తము | 96.31 |

సదరు ఖర్చును అనగా రూ.96.31లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(Rc.E6-107115/2025)

7/7- శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల) గారు, గౌరవ 23 వ డివిజన్ కార్పొరేటర్ మరియు టి.డి.పి ఫ్లోర్ లీడర్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గోరంట్ల, గుంటూరు వారి సర్క్యులర్ నెం.ఆర్.సి. నెం.12033/8/2018/M2, తేది:09-05-2018 ప్రకారం రాష్ట్రంలోని మునిసిపాలిటిలు, కార్పొరేషన్లు నందు పనిచేయుచున్న అందరు అవుట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు మాస్కులు, గ్లౌజులు, బూట్లు, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె మరియు యూనిఫారం వగైరా ఇవ్వవలసినదిగా ఆదేశించియున్నారు.

అదే మాదిరిగా విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యానవన శాఖ (హార్టికల్చర్) సెక్షన్ నందు పనిచేయుచున్న వర్కర్స్, గార్డినర్స్ వగైరా సిబ్బందికి కూడా మాస్కులు, గ్లౌజులు, బూట్లు, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె మరియు యూనిఫారం కూడా ఏర్పాటు చేయుటకు తగు చర్యలు గైకొనవలసినదిగా ప్రతిపాదిస్తూ కౌన్సిల్ వారు తీర్మానము నెంబరు: 575/2025, తేది:25-3-2025 ద్వారా ఆఫీసు రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

**<u>ఆఫీసు వారి రిమార్కులు</u>**

అందుపై ఉద్యానవన విభాగములో పనిచేస్తున్న పర్మినెంట్ మరియు APCOS గార్డినర్ వర్కర్స్ (248) కు ఖాకీ యూనిఫామ్, చీరలు, జాకెట్ లు, టవల్స్, చెప్పులు, సబ్బులు, కొబ్బరినూనె, గ్లౌజులు మొదలగునవి ఇచ్చుటకు అంచనాలు తయారు చేసి పంపుటకు గానూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (వెహికల్ డిపో) వారికి యు.ఓ నోటు పంపించిన ధర్మిల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (వెహికల్ డిపో) వారు ఉద్యాన విభాగములో పనిచేస్తున్న పర్మినెంట్ & APCOS గార్డినర్ వర్కర్స్ గాను ఖాకి యూనిఫామ్, చీరలు, జాకెట్ లు, టవల్స్, చెప్పులు, సబ్బులు, కొబ్బరినూనె, గ్లౌజులు కొనుగోలు చేయుటకు గాను అంచనాలు రూ.17,50,000/- (పదిహేడు లక్షల యాభై వేల రూపాయలు) ఖర్చు అగునని తెలియజేసియున్నారు. సదరు అంచనాలను గౌరవ స్థాయి సంఘమునకు సమర్పించుటకు గాను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.H1-108314/2025)

8/8- విజయవాడ నగరపాలక సంస్థ నందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న శ్రీ జి.వెంకట సాయి ది.29.07.2024న గల అర్జీ నందు తనకు ఈ ఆఫీసు వారి ఉత్తర్వులు Rc.C1-113612/2023 ENo.40721, Dt.02.07.2024 నందు విధులకు గైరుహాజరైనందున రెండు వార్షిక ఇంక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేసియున్నారనియూ, అందువలన తాను శాశ్వతముగా 2 వార్షిక ఇంక్రిమెంట్లను కోల్పోవుచున్నందున తనకు విధించిన శిక్షను మానవతా ధృకృధముతో రద్దుపరచవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, శ్రీ జి.వెంకట సాయి, సీనియర్ అసిస్టెంట్ వారు సర్కిల్-3 నందు రెవిన్యూ ఇన్స్పెక్టర్-10గా పనిచేయుచూ తన తండ్రి గారు ది.31.07.2023న మరణించినందున ది.31.07.2023 నుండి ది.20.08.2023 వరకు ఆర్జితపు సెలవును మంజూరు చేయవలసినదిగాను ది.21.08.2023న పబ్లిక్ సెలవును వినియోగించుకొనుచు ది.22.08.2023 నుండి విధులలో చేరుటకు అనుమతించవలసినదిగా కోరినారు. సదరు ఆర్జితపు సెలవును ఈ ఆఫీసు వారి ఉత్తర్వులు Rc.C1-113612/2023 E.No.40721, Dt.21.08.2023 ప్రకారము మంజూరు చేయుచూ ది.21.08.2023 నుండి విధులలో చేరుటకు అనుమతించడమైనది. కానీ సెలవు అనంతరము విధులలోనికి చేరకుండా ది.30.09.2023 వరకు సెలవు పొడిగించుచూ అర్జీని దాఖలు చేసినారు. సదరు పొడిగించిన సెలవు అర్జీని తిరస్కరించుచూ కమీషనర్ గారి ఎదుట హాజరు కావలసినదిగా ది.23.08.2023న గల ఎండార్సుమెంటు ద్వారా శ్రీ జి.వెంకట సాయి, సీనియర్ అసిస్టెంట్ గారికి తెలియజేయడమైనది.

కానీ, శ్రీ జి.వెంకట సాయి, సీనియర్ అసిస్టెంట్ వారు కమీషనర్ గారి ఎదుట హాజరు కాలేదు మరియు విధులలో చేరుటగానీ, లిఖిత పూర్వక సంజాయిషీని గానీ సమర్పించియుండలేదు. అందుపై, విధులకు గైరుహాజరైనందులకు అభియోగములను మోపుచూ షో కాజు నోటిసు మరియు చార్జిమెమో ను జారీ చేయుచూ విచారణాధికారిగా జోనల్ కమీషనర్ -3 వారిని నియమించగా, విచారణాధికారి తమ రిపోర్టు నందు శ్రీ జి.వెంకట సాయి, సీనియర్ అసిస్టెంట్ విచారణకు హాజరు కాలేదనియు మరియు లిఖిత పూర్వక సంజాయిషీని కూడా సమర్పించియుండలేదని సి.సి.ఏ రూల్స్ ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా సిఫార్సు చేసియున్నారు.

ఆఫీసు వారి నియమ నిబంధనల ప్రకారము మరియు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ కాండక్టు రూల్ నెం.9 ప్రకారము ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరుకాకపోవుట చేయరాదు. మరియు హెచ్.యం.సి. యాక్టు నెం.141 ప్రకారము విజయవాడ నగర పాలక సంస్థ కమీషనరు గారికి వర్తించు అధికారముల ప్రకారము శ్రీ జి.వెంకట సాయి, సీనియర్ అసిస్టెంటు వారు

1) పై విధముగా విధులకు గైరుహాజరై ఆఫీసు విధులకు తీవ్ర అంతరాయము కలిగించినారు.
2) మరియు అతి ముఖ్యమైన అత్యవసర ఎన్నికల విధుల సమయములో కూడా గైరుహాజరై, ఆఫీసు విధుల నిర్వహణ యెడల నిర్లక్ష్యముగా వ్యవహరించినారు.
3) పై అధికారుల ఆదేశములను పాటించకుండా అవిధేయత చూపియున్నారు.
4) గైరుహాజరుకు సహేతుకమైన కారణము చూపియుండలేదు.
5) చార్జిమెమోకు సంజాయిషి ఇవ్వలేదు మరియు విచారణకు కూడా హాజరైయుండలేదు.
6) దాదాపు 10 నెలల 23 రోజులు గైరుహాజరైనందున రెండు వార్షిక ఇంక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై ఈ ఆఫీసు వారి ఉత్తర్వులు Rc.C1-113612/2023 E.No.40721, Dt.02.07.2024 ప్రకారము నిలుపుదల చేయడమైనది.

అందుపై, శ్రీ జి.వెంకట సాయి, సీనియర్ అసిస్టెంటు వారు తనపై విధించిన రెండు వార్షిక ఇంక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేసిన ఉత్తర్వులను రద్దుపరచవలసినదిగా కోరియున్నారు.

పై విషయముల దృష్ట్యా వారికి విధించిన శిక్ష చాలా స్వల్పమైనది కావున శ్రీ జి.వెంకట సాయి, సీనియర్ అసిస్టెంటు వారు కోరిన ప్రకారము సదరు శిక్షను రద్దుచేసిన యెడల ఆఫీసు క్రమశిక్షణకు భంగం కలుగుటయే గాక ఇతర సిబ్బందిపై ప్రభావము చూపి ఈ విధముగా గైరుహాజరగుట ఇతర సిబ్బంది కూడా ఆనవాయితీగా మార్చుకొనుటకు అవకాశము కలదు. అంతేకాకుండా భాద్యత గల ఉద్యోగి అయివుండి, తగిన సహేతుకమైన కారణము లేకుండా అత్యవసర సమయమందు కూడా గైరుహాజరగుటను తీవ్రముగా పరిగణించవలసియున్నది. కావున, దానిని రద్దు చేయుట లేదా తగ్గించుట వలన ఇతర సిబ్బంది కూడా గైరుహాజరగుటను అలవాటుగా చేసుకొను అవకాశము కలదు.

ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ కాండక్టు రూల్స్ – 1991 ప్రకారము ఆఫీసు వారు విధించిన రెండు వార్షిక ఇంక్రిమెంట్లను శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల పై గల అప్పీలు సహేతుకము కాదనియు, పై విషయములను పరిగణనలోనికి తీసుకొని తగు నిర్ణయము తీసుకొనుటకు గాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C1-111063/2024, E.No.63510)

9/9- శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారు స్థానిక 34వ డివిజను నందు గల Mango Market లో ఫైర్ వారి నుండి గాని, విజయవాడ నగర పాలక సంస్థ వారి నుండి గాని, ఎలాంటి అనుమతులు లేకుండా AC Go-downs maintain చేస్తున్నారు. అవి ప్రమాదకరము కనుక వాటిని మూయించే దిశగా చర్యలు తీసుకోగలరని ది.29.11.2024న జరిగిన కౌన్సిల్ సమావేశములో ప్రతిపాదించినారు.

పై ప్రతిపాదనకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.405, తేది: 29.11.2024 నందు ఆఫీస్ వారి రిమార్కులతో ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించినారు. కావున, ఫైర్ ప్రివెన్షన్ విభాగము ఆఫీస్ రిమార్కులను ఈ క్రింది విధాగముగా సమర్పించడమైనది.

**<u>ఆఫీస్ రిమార్కులు:</u>**

విజయవాడ నగరపాలక సంస్థ పరధిలోని కేదారేశ్వర పేట నందు గల హోల్ సేల్ ఫ్రూట్ మార్కెట్ లోని కోల్డ్ స్టోరెజ్ లు మరియు షాపులను తనిఖిలు చేయగా, షార్ట్ సర్క్యూట్ మరియు యితర కారణములచేత అగ్ని ప్రమాదములు జరుగుటకు ఆస్కారము వున్నదని

ఫైర్ సేఫ్టీ అసలు లేదని, ఫైర్ ఫైటింగ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోనవలసినదిగా షాపు యజమానులకు తెలియజేసి, షాపు యజమానులపై డి. & ఓ ట్రేడ్ లైసెన్సు లను జారీ చేయు విషయములో తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా శ్రీయుత ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ అఫ్ హెల్త్ వారికి ఫైర్ ఆడిట్ రిపోర్ట్ ను సమర్పించడమైనది. సదరు ప్రక్రియలో భాగముగా కోల్డ్ స్టోరేజ్ లు, షాపుల యజమానులు ఫైర్ ఫైటింగ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోనుటకు గాను గడువును కోరగా మరియు షాపుల యజమానులు ఫైర్ ఫైటింగ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకొనుటకు పనులను ప్రారంభించడమైనదని తెలియజేస్తూ ఆఫీసు రిమార్కులను సమర్పించడమైనది.
(Rc.No.109/FPW/VMC/2024)

10/10- విజయవాడ నగర పరిధిలో 3 నియోజక వర్గాలలో వరద ముంపునకు గురైన ప్రాంతాలలో పేద ప్రజలు మరియు మధ్య తరగతి ప్రజలు నివసించుట వలన వారికి అపార నష్టం జరిగి ఆర్ధికంగా కృంగిపోయినారు. కావున వరద ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు కార్పోరేషన్ కు చెందిన పన్నులను ఒక సంవత్సరం పాటు "పన్నులను మాఫీ" చేయవలసినదిగా కోరుతూ ది.29.11.2024న జరిగిన కౌన్సిల్ సమావేశములో శ్రీ సయ్యద్ అలీమ్, కో-ఆప్టెడ్ మెంబరు గారు ప్రతిపాదించినారు.

పై ప్రతిపాదన పై కౌన్సిల్ వారి తీర్మానము నెం.CR. No.MC/2024-2025/273, Dt.29-11-2024 నందు ఆఫీస్ వారి రిమార్కులతో ప్రవేశపెట్టవలసినది గా తీర్మానించియున్నారు. కావున, రెవిన్యూ విభాగము వారు ఆఫీస్ రిమార్కులను ఈ దిగువ తెలిపిన విధముగా సమర్పించడమైనది.

**ఆఫీస్ రిమార్కులు:**

అందుపై పన్నులు మాఫీ చేయు విషయము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అంశము కానందున సదరు విషయముపై ప్రభుత్వము వారి ఆదేశములు కోరవలసియున్నదని గౌరవ కౌన్సిల్ వారికి తెలియజేస్తూ ఆఫీస్ రిమార్కులను సమర్పించడమైనది.
(Rc.A3-102717/2025)

11/11- శ్రీ సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:

విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న ఆప్కాస్ కార్మికులు మరియు వివిధ ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థల ద్వారా సప్లయి చేయబడుచున్న కాంట్రాక్టు కార్మికులు వేతనాల నుండి ప్రతి నెల మినహాయించబడుచున్న ESI + EPF షేర్ ధనం ఆయా సంస్థలకు సకాలంలో జమ చేయకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోవుచున్నారు. మరియు ESI, EPF కార్డులు కార్మికులకు సప్లయి చేయకపోవడం వలన ESI సేవలు కార్మికులు పొందడం లేదు. ఈ విధంగా ESI షేర్ ధనం దుర్వినియోగం అవుచున్నది. కార్మికులు అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు స్వంత డబ్బులు ఖర్చు చేసి వైద్య సేవలు పొందుచూ తీవ్ర ఆర్ధిక సమస్యలకు గురి అవుచున్నారు.

కావున, కార్మికుల వేతనాల నుండి మినహాయించబడిన ESI, EPF షేర్ ధనమును కార్మికులు వినియోగించుకొనుటకు అవసరమైన గుర్తింపు కార్డులు కార్మికులకు నగరపాలక సంస్థ ద్వారా సప్లయి చేయుటకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ది.10.07.2024న జరిగిన కౌన్సిల్ సమావేశములో ప్రతిపాదించినారు.

పై ప్రతిపాదన కౌన్సిల్ వారి తీర్మానము నెం.91, తేది: 10.07.2024 నందు ఆఫీస్ వారి రిమార్కులతో ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించినారు. కావున, ఆఫీస్ రిమార్కులను ఈ క్రింది విధముగా ఇవ్వడమైనది.

**ఆఫీస్ రిమార్కులు** :

ఆప్కాస్ కార్మికులు మరియు వివిధ ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థల ద్వారా సప్లై చేయుచున్న కాంట్రాక్టు కార్మికులు జాయిన్ అయిన వెంటనే వారి దగ్గర నుంచి సంబంధిత సమాచారము సేకరించి వెంటనే ఈ.యస్.ఐ., ఈ.పి.యఫ్. కార్డులు జారీ చేయబడుచున్నవి.

ఇంకను ఎవరికైనా కార్డులు జారీ చేయవలసియున్న యెడల వెంటనే సంబంధిత సమాచారమును వారి దగ్గర నుంచి సేకరించి కార్డులు జారీ చేయుటకు తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేస్తూ, ఆఫీసు రిమార్కులను సమర్పించడమైనది.
(Rc.B19-104172/2025)

12/12- శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:

విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేయుచున్న ఆప్కాస్ కార్మికులు మరియు వివిధ ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థల ద్వారా సప్లయి చేయబడుచున్న కాంట్రాక్టు కార్మికులు వేతనాల నుండి ప్రతి నెల మినహాయించబడుచున్న ESI + EPF షేర్ ధనం ఆయా సంస్థలకు సకాలంలో జమ చేయకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోవుచున్నారు. మరియు ESI, EPF కార్డులు కార్మికులకు సప్లయి చేయకపోవడం వలన ESI సేవలు కార్మికులు పొందడం లేదు. ఈ విధంగా ESI షేర్ ధనం దుర్వినియోగం అవుచున్నది. కార్మికులు అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు స్వంత డబ్బులు ఖర్చు చేసి వైద్య సేవలు పొందుచూ తీవ్ర ఆర్థిక సమస్యలకు గురి అవుచున్నారు.

కావున, కార్మికుల వేతనాల నుండి మినహాయించబడిన ESI, EPF షేర్ ధనమును కార్మికులు వినియోగించుకొనుటకు అవసరమైన గుర్తింపు కార్డులు కార్మికులకు నగరపాలక సంస్థ ద్వారా సప్లయి చేయుటకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

పై ప్రతిపాదనకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.91, తేది: 10.07.2024 నందు ఆఫీస్ వారి రిమార్కులతో ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించినారు. కావున, ఆఫీస్ రిమార్కులను ఈ క్రింది విధముగా ఇవ్వడమైనది.

**ఆఫీస్ రిమార్కులు :**

విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగములో APCOS వర్కర్స్ 213 మంది పనిచేస్తూ వున్నారు. వీరి అందరికీ ESI + EPF షేర్ ధనం సకాలంలో జమ చేయడం జరుగుచున్నది మరియు గుర్తింపు కార్డులు APCOS ద్వారా యివ్వడం జరిగినది. ఉద్యానవన విభాగము లో కాంట్రాక్టు కార్మికులు ఎవరూ లేరని తెలియజేస్తూ, ఆఫీసు రిమార్కులను సమర్పించడమైనది.
(Rc.H1-104261/2025)

13/13- శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదన:

డివిజన్ లో పార్కులను ఆహ్లాదకర వాతావరణములో illegal activities జరగకుండా పర్యవేక్షణ లోపము లేకుండా maintain చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

పై ప్రతిపాదన కౌన్సిల్ వారి తీర్మానము నెం.287, తేది: 29.11.2024 నందు ఆఫీస్ వారి రిమార్కులతో ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించినారు. కావున, ఆఫీస్ రిమార్కులను ఈ క్రింది విధముగా ఇవ్వడమైనది.

**ఆఫీస్ రిమార్కులు** :

విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యాన విభాగములో సర్కిల్-3 ఏరియా పార్కు సూపర్వైజర్ వారు యిచ్చిన రిపోర్ట్ ప్రకారము 8వ డివిజన్ రెవెన్యూ ఎంప్లాయిస్ కాలనీ పార్కు

లో ఎటువంటి Illegal activities జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవడమైనది. పార్కులో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయడమైనది. మరియు నిర్వహణ కు సరియైన పర్యవేక్షణతో తగు చర్యలు తీసుకోవడము జరిగినదని తెలియజేస్తూ, ఆఫీసు రిమార్కులను సమర్పించడమైనది.
(Rc.H1-104260/2025)

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

14/14- విజయవాడ నగరంలో ఉన్న డ్వాక్వా మహిళా పొదుపు సంఘాలన్నింటికీ పావలా వడ్డీ ఋణాలు అమలుపరచుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

15/15- వర్షాకాలంలో నగరంలోని రోడ్లు జలమయమై నగర ప్రజలు పలు ప్రమాదాలకు, భయాందోళనలకు గురి అగుచున్నారు. కావున నగరంలో పల్లంగా ఉన్న రోడ్లు సమగ్ర సర్వే నిర్వహించి ఎత్తు పెంచుతూ నాణ్యతా ప్రమాణికంగా రోడ్లు నిర్మించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

16/16- విజయవాడ నగరంలోని ప్రతి డివిజన్ నందు ఉన్న వాస్తవ నివాసాలు ఆధారంగా శాస్త్రీయ పద్ధతిలో ఇంటి డోర్ నెంబర్లు నిర్ణయించి అమలుపరచుటకు వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

17/17- విజయవాడ నగరంలో JnNURM పథకం ద్వారా నిర్మించబడి ఖాళీగా ఉన్న నివాస గృహాలు నగరపాలక సంస్థ నందు పని చేయుచున్న ఆప్కాస్ కాంట్రాక్టు విధానంలో పని చేయుచున్న పారిశుద్ధ్య, మలేరియా, పార్కు, ఇతర ఇంజనీరింగ్ విభాగాలలో పని చేయుచున్న కార్మికులకు కేటాయించాలని, గతంలో ఈ విధానం అమలుపరచుటకు సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన జాబితాలో రూపొందించబడి ఉన్నందున, మరలా ఆ జాబితాను క్షుణ్ణంగా సర్వే నిర్వహించి JnNURM నివాస గృహాలు కేటాయించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

18/18- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, పార్కు సెక్షన్ల నందు పని చేయుచున్న ఆప్కాస్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు నెలకు రూ.21,000/-లుగా అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు</u>**:

19/19- విజయవాడ నగరంలో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి డివిజన్ లో కూడా చేయవలసినదిగా అలాగే, ఉన్న మొక్కల పెరుగుదలకు కూడా సకాలంలో నీటిని పోసి వాటిని బ్రతికించి ప్రజలకు నీడ ఉండేలా చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

20/20- విజయవాడ నగర ప్రజలకు Head Water Works ద్వారా పరిశుభ్రమైన శుద్ధి చేయబడిన నీటిని అందించవలసినదిగా నిరంతరం నీటి ఎద్దడి లేకుండా చూడవలసినదిగా, వేసవికాలం కావున ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

21/21- అద్దె భవనాలలో ఉన్న సచివాలయాలలో ప్రభుత్వం నుండి అద్దెలు రాబట్టటానికి కార్పోరేషన్ చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ కార్పోరేషన్ కు అదనంగా అవుతున్న ఖర్చును నియంత్రించాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S.సత్యనారాయణ మూర్తి (శర్వాణీ మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన**:

22/22- విజయవాడ నగరంలో 33వ డివిజన్ లో ఉన్న దమ్మలపాటి రామారావు మునిసిపల్ కాంప్లెక్స్ లో షాపులు పూర్తిగా ఆధునీకరించి స్థానికులకు Auction ద్వారా నిర్వహణకు ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు**:

23/23- విజయవాడ నగరము నందు వర్షాకాలము నందు చిన్నపాటి వర్షం వచ్చినా నగరములో చాలా ప్రాంతాలు జలయమయం అవుతున్నాయి. నగరములో రోడ్లు, కాలువలు ఎక్కువగా జలమయం అవుతున్నాయి. ప్రజలు నడవటానికి వీలు లేకుండా రోడ్లన్నీ వర్షపు నీటిలో మునిగిపోతున్నాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/24- విజయవాడ నగరములో జనాభా పెరుగుతున్నారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీస అవసరాలు ప్రజలకు కల్పించలేకపోతున్నాము. కనీస నిత్యావసరము అయిన త్రాగునీటి సదుపాయం ప్రజలకు పూర్తిగా కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు**:

25/25- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం ఆస్థిపన్ను ద్వారా వస్తున్న ఆదాయం పై అదనంగా 20% ఆదాయం రాబట్టాలని విజయవాడ నగరంలోని నివాస గృహాలు వ్యాపార, వాణిజ్య భవనాల కొలతలు రీ సర్వే నిర్వహించు చర్యలను వెంటనే ఉపసంహరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/26- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి నుండి అడిషనల్ కమీషనర్ క్యాడరు వరకు ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేసి నగారాభివృద్ధికి తగిన ప్రోత్సాహం, సహకారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నగరపాలక సంస్థ నుండి ఉత్తర ప్రత్యుత్తరాలు వెంటనే నిర్వహించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన**:

27/27- 60వ డివిజన్ వాంబే కాలనీ లో షుమారుగా 750 గృహాలకు పేరు మార్పులు మరియు ఎటువంటి డాకుమెంట్స్ ఇవ్వలేదని 20 సం.ల నుండి లబ్దిదారులు ఇబ్బంది పడుతున్నారని వాటి Data ని CP గారికి కూడా అందజేశాము. ఎన్నోసార్లు కౌన్సిల్ లో కూడా పెట్టడం జరిగింది. కానీ ఇప్పటివరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావున 750 కుటుంబాలకు డాకుమెంట్స్ ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు**:

28/28- కేంద్ర ప్రభుత్వం ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు మంజూరు చేయబడిన 15వ ఆర్థిక ప్రణాళికా సంఘం నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ముగింపు నిధుల బకాయిలు మొత్తం నగరపాలక సంస్థకు జమ అవునట్లు నిర్దిష్ట చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

29/29- విజయవాడ నగరపాలక సంస్థ నిర్మిస్తున్న రోడ్లు, భవనాలు, డ్రైన్లు తదితర నిర్మాణాలు అన్నియు నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండునట్లు నిర్మించుటకు తగు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

30/30- AP టిడ్కో మరియు ప్రధానమంత్రి ఆవాజ్ యోజనా పథకం ద్వారా నిర్మించబడిన నివాస గృహాలకు అర్హులుగా గుర్తించబడిన లబ్దిదారులకు వెంటనే స్వాధీనపరచుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

31//31- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కామన్ సైట్ స్థలాలు రోడ్లు ముగింపు ప్రాంత స్థలాలు అనేకం కబ్జాలకు, ఆక్రమణలకు గురి అవుచున్నవి. నగరపాలక సంస్థకు చెందిన విలువైన స్థలాలు ఆక్రమణలకు గురి కావడం వలన నగరపాలక సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు స్థలాలు లేక ఇబ్బంది పడవలసి వస్తుంది.

కావున, నగరపాలక సంస్థకు చెందిన స్థలాలు, ఆస్తులు పరిరక్షించుటకు నగరంలో సర్వే నిర్వహించి ఆ స్థలాలను రక్షించుటకు ప్రహరీ గోడలు నిర్మించడం, నోటీసు బోర్డులు ఏర్పాటువంటి తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

32/32- VMC లోని కార్యాలయాలకు Shopping complex లకు అలాగే Street Lighting లకు Solar Power ను వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

33/33- Display Device ల బోర్డుల విషయములో సత్వర నిర్ణయం చేయకపోవటం వల్ల VMC ఆదాయం తగ్గిపోతుంది. కార్పోరేషన్ కు ఆదాయ వనరులైన ఈ Display & Device బోర్డులను అనుమతించాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన</u>:**

34/34- విజయవాడ నగరంలోని APCPDCL అధికారులు ప్రతి నివాస, వ్యాపార గృహాలకు ప్రీ పెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించుటకు చేయుచున్న చర్యలను వెంటనే ఉపసంహరించు విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, గౌరవ డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదనలు</u>:**

35/35- నగరపాలక సంస్థ ద్వారా విజ్ఞాన యాత్రలో కేరళ ప్రాంతములో "మల్టీ స్టోరేజ్ పార్కింగ్" వలన ట్రాఫిక్ డిస్టర్బెన్స్ లేకుండా వెహికల్స్ యజమానులు ఆనందముగా ఉండటము గమనించటం జరిగింది. మన ప్రాంతములో ట్రాఫిక్ కష్టాలు చాలా ఎక్కువ. ఇరుకైన రోడ్లు, వన్ వే ట్రాఫిక్ ల నుండి ప్రజలను రక్షించాలి అంటే మంచి అనువైన స్థలములను పరిశీలించి కనీసం '4' "మల్టీ స్టోరేజ్ పార్కింగ్" లను నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

36/36- విజ్ఞాన యాత్రలో భాగంగా కర్నాటక రాష్ట్రం నందలి బెంగుళూరు కార్పోరేషన్ వారు ప్రభుత్వ ఆసుపత్రులలో ఆడపిల్ల జన్మించినచో "కళ్యాణ పధకం" అను స్కీమ్ ను పెట్టి 18 సం.లు వయస్సు వచ్చిన తదుపరి రూ.50,000/-లు ఇచ్చుచున్నారు.మన నగరపాలక సంస్థలో కూడా అటువంటి పధకమును పెట్టుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:**

37/37- పాయకాపురం చెఱువు స్థలమును Y.S.R.పార్కుగా అభివృద్ధి పరచియున్నారు. సదరు పార్కులో కొంత భాగం అన్యాక్రాంతం అయి కోర్టుకు వెళ్ళినట్లు తెలిసింది. అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు అధికారులు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/38- డిస్నీ ల్యాండ్ స్థలమును ప్రజా అవసరములకు ఉపయోగార్ధం అభివృద్ధి పరచవలయును. మన నగరములో విశాలమైన సొంత స్థలములు కార్పోరేషన్ కు లేవు. ఎగ్జిబిషన్స్, ఆటల పోటీలకు, రాజకీయ నాయకుల మీటింగులకు అవునైన స్థలములు లేవు. ఎటువంటి అన్యాక్రాంతములు కాకుండా ఎటువంటి నిర్మాణములకు కేటాయింపులు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకొని మన కార్పోరేషన్ వారు కాపాడుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన</u>:**

39/39- విజయవాడ నగరంలోని SC, ST, BC, మైనార్టీ తరగతుల ప్రజల ఆర్ధిక స్వాలంబన సాధించుటకు అవసరమైన బ్యాంకుల నుండి సబ్సిడీ ఋణాలను మంజూరు చేయబడునట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి మొహమ్మద్ షహీనా సుల్తానా, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>**:

40/40- విజయవాడ నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యములో 59వ డివిజన్ లో గల కళ్యాణ మండపముల నందు పేద, మధ్య తరగతి వారికి అందుబాటులో లేని విధముగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. కావున కార్పోరేషన్ వారు 100 మంది నుండి 300 మందికి ఒక ఛార్జీని అలాగే 301 మంది నుండి 500 మంది వరకు మరొక ఛార్జీని తగ్గించుట ద్వారా పేదవారు కళ్యాణ మండపముల నందు ఫంక్షన్స్ చేసుకొనుటకు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

కార్పోరేషన్ వారు ఛార్జీలను తగ్గించిన తదుపరి బోర్డులను కూడా అమర్చవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన</u>**:

41/41- కౌన్సిల్ బడ్జెట్ లో "యూత్ ఫెస్టివల్" జరిపించుటకు నిధులు కేటాయింపులు జరిగినవి. కావున నగరపాలక సంస్థ తరపున నగరంలో "యువజనోత్సవములు" జరిపించుటకు కమిటీలను నియమించి తదుపరి చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

## <u>ప్రత్యేక కమిటీల నుండి కౌన్సిల్ వారికి వచ్చిన ప్రతిపాదనలు</u>

***<u>రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నుండి:</u>***

**<u>శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.2, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

42/42- 38వ డివిజన్ లో గత 100 సంవత్సరములుగా గల హిందూ స్మశాన వాటికకు గుర్తింపు కొరకు ఆర్చి నిర్మించిన యెడల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. హిందూ స్మశాన వాటిక నందు ఈ ఆర్చి నిర్మాణము చేసిన యెడల గత 100 సంవత్సరములకు చిహ్నంగా మరియు 38వ డివిజన్ అభివృద్ధి ప్రస్ఫుటించే విధంగా కనబడుతుంది. దయచేసి హిందూ స్మశాన వాటిక నందు ఆర్చి నిర్మాణంచేసి డివిజన్ అభివృద్ధి లో తోడ్పడవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.3, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

43/43- 38వ డివిజన్ లో 113వ సచివాలయం పరిధిలో గుంటూరు వారి వీధి, బుద్ధా వారి వీధి తదితర రోడ్లు పూర్తిగా పాడైనవి. రహదారులు సరిగా లేక, రవాణాకు మరియు గృహములకు వెళ్ళుటకు ప్రజలు చాలా రకములుగా ఇబ్బంది పడుతున్నారు.

కావున ప్రజల అసౌకర్యమును దృష్టిలో ఉంచుకొని నూతన రోడ్లు వేసి డివిజన్ అభివృద్ధిలో తోడ్పడవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.4, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

44/44- 43వ డివిజన్ పరిధిలో గల అవుట్ ఫాల్ డ్రెయిన్ చర్చి సెంటర్ నుండి ఊర్మిళా సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్ లో గల అవుట్ ఫాల్ డ్రెయిన్ కు కలుపగలరని కోరుతున్నాను.

బైపాస్ రోడ్ కట్ చేసి పల్లపు ప్రాంతము అయిన ఊర్మిళా సుబ్బారావు నగర్ నుండి బుడమేరు కాలువలోకి కలుపగలరు.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.5, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

45/45- 43వ డివిజన్ పరిధిలో గల ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్ లో గల అన్నా క్యాంటిన్ దగ్గర గల బైపాస్ రోడ్ కట్ చేసి కరెంటు ఆఫీస్ రోడ్ లో గల అవుట్ ఫాల్ డ్రెయిన్ కు కలుపగలరని కోరుతున్నాను.

వర్షం వచ్చినప్పుడు ఆర్.టి.సి వర్క్ షాప్ రోడ్ తదితర ప్రాంతము మునిగి పోతున్నాయి. ఈ చర్యల వలన ఆ ప్రాంతము మునగకుండా కాపాడగలుగుతాము.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.6, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

46/46- 43వ డివిజన్ పరిధిలో గల చర్చి సెంటర్ నందు పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవుట వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే భవానిపురం స్వాతి రోడ్ లో ఎక్కడా పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవుట వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. సమస్యను దృష్టిలో పెట్టుకొని టాయిలెట్స్ ను ఏర్పాటు చేయగలరు.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి, 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.7, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

47/47- 23వ డివిజన్ గవర్నర్ పేటలో ఉన్న "ఐ.వి. ప్యాలెస్" ను పూర్తి స్థాయిలో డెవలప్ చేసి రిపేర్లు చేసి ప్రజలకు ఫంక్షన్స్ చేసుకోవటానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడవలసినదిగా కోరుచున్నాను. పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.8, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

48/48- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు డోర్ నెం. 6-13/3-24 ఓడుగు లక్ష్మి యింటి వద్ద నుండి బైగం రమణమ్మ యింటి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.9, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

49/49- 43వ డివిజన్ లో కాలువల నిర్మాణము సరిగా లేకపోవుట వలన డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థముగా వున్నది.

చర్చి సెంటర్ నందు గల అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణము అసంపూర్తిగా వున్నది. నిర్మాణము పూర్తి చేయగలరు మరియు ఊర్మిళా సుబ్బారావు నగర్ మసీదు రోడ్డులో గల డ్రైన్ మరియు ప్రజాశక్తి నగర్ లో డ్రైన్స్ లేకపోవుట వలన మరియు నులక పేటలో సరిగా డ్రైన్స్ లేకపోవుట వలన 43వ డివిజన్ లో రోడ్డు లు చెరువు లా తయారు అగుచున్నాయి. రాబోయే వర్షా కాలమును దృష్టి లో పెట్టుకొని డ్రైనేజి నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదన.

**<u>శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.10, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

50/50- 51వ డివిజన్ లోని ఆంజనేయ వాగు వడ్డెర వారి వీధిలో డోర్ నెం. 9-41-107D వద్ద రిటైనింగ్ గోడ బాగా దెబ్బతిని చాలా ప్రమాదకరంగా ఉంది. దీని వల్ల స్థానిక ప్రజలు రాకపోకలకు, కొండపైకి ప్రజలు వారి ఇళ్ళకు చేరడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మరియు రానున్న వర్షాల వల్ల పూర్తిగా పడిపోయే ప్రమాదం ఉంది. కావున, వాటిని పరిశీలించి త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.11, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

51/51- 51వ డివిజన్ లోని రాయన చిట్టిబాబు వారి వీధి కొండ ప్రాంతములో డోర్ నెం.9-31-17 వద్ద రాతి గోడ పూర్తిగా దెబ్బతిని కొంత భాగం కృంగిపోయి చాలా ప్రమాదకరంగా ఉంది. దీని వల్ల స్థానిక ప్రజల రాకపోకలకు, కొండపైకి ప్రజలు వారి ఇళ్ళకు చేరడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరియు రానున్న వర్షాల వల్ల పూర్తిగా పడిపోయే ప్రమాదం ఉంది. కావున వాటిని పరిశీలించి త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.12, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

52/52- 51వ డివిజన్ లో కుమ్మరి వీధులు 1వ లైన్లో అడ్డ రోడ్లు, అగ్గి రాముడు వీధి పూర్తిగా దెబ్బతిని మిగతా రోడ్ల కన్నా లోతట్టుగా ఉండటం వల్ల చిన్నపాటి వర్షానికి పూర్తిగా నీట మునిగిపోతుంది. కావున రోడ్లు నిర్మాణం చేపట్టగలరని కోరుచున్నాను.

**<u>శ్రీ మరుపిళ్ళ రాజేష్, 51వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.13, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

53/53- రాఘవరెడ్డి రోడ్డు లోని కుమ్మరి వీధులు కల్వర్టుల వద్ద అప్రోచ్ నిర్మాణం మరియు రాఘవరెడ్డి రోడ్డు లో ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయగలరని కోరుచున్నాను.

**<u>శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.14, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

54/54- 45వ డివిజన్ నందు గల జోజినగర్ లోపల మెయిన్ రోడ్డు మరియు 10 అడ్డ రోడ్లు మరియు కాలువలు అన్నియు గతములో చిన్నపాటి వర్షం వచ్చినప్పుడు ఏరియా మొత్తం 3 అడుగుల నీరు వచ్చి చేరుతున్నది. గతంలో యు.జి.డి లైన్స్ మరియు వాటర్ పైప్ లైన్స్ వేయుట వలన రోడ్లులు పాడైపోయినవి. కనుక, ఈ రోడ్లు మరియు కాలువలను రైజింగ్ (ఎత్తు పెంచి) చేసి రోడ్లు, కాలువలు కట్టవలసినదిగా కోరడమైనది.

**<u>శ్రీమతి మైలవరపు మాధురీ లావణ్య, 45వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.15, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

55/55- 45వ డివిజన్ జోజినగర్ నందలి కమ్యూనిటి హాల్ నందు కలరా హాస్పిటల్ నందలి మానసిక వికాస కేంద్రమును తరలించి యిక్కడే నడుపుచున్నారు. స్థానికులు దీని విషయమై ఇబ్బంది పడుచున్నారు. కావున, దీనిని పరిశీలించి తగిన సమయములో మానసిక వికాస కేంద్రమును షిఫ్టింగ్ చేసి, కమ్యూనిటి హాలును జోజినగర్ వాసులకు అప్పగించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.16, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

56/56- 13వ డివిజన్ నందు అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.17, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

57/57- 17వ డివిజన్ లో సైడ్ కాలువలు పాడైపోయినవి, కొత్త కాలువలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. డోర్ నెం.41-29/1-1 To 41-29/1-80 పుట్ట రోడ్డు, 41-29/2-1 To 41-29/2-80 వరకు మరియు 41-29/3-1 To 41-29/3-85 వరకు గల కాలువలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.18, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

58/58- 17వ డివిజన్ బాపనయ్య నగర్ నందు 41-1/16-1 డోర్ నెంబరు నుండి ఉల్లిపాయల రోడ్డు 41-1/17- ముని టవర్ రోడ్డు 41-1/15-1 బాపనయ్య నగర్ రోడ్డు బి.టి రోడ్లు కొత్తవి ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.19, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

59/59- 7వ డివిజన్ లోని మొగల్ రాజపురం ప్రవీణ్ హాస్పటల్ దగ్గర నుండి కరెంటు బావి వరకు ఉన్నటువంటి రోడ్డును నూతనంగా సి.సి రోడ్డుగా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.20, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

60/60- 7వ డివిజన్ లోని మొగల్రాజపురం సి.ఎస్.ఐ స్కూల్ వెనుక వైపు ఉన్నటువంటి రోడ్డును నూతనంగా సి.సి రోడ్డుగా నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.21, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

61/61- 4వ డివిజన్ కి గుణదల హరిజనవాడ మరియు వరలక్ష్మీ నగర్ల యందు పాడైపోయినటువంటి సైడ్ డ్రైన్ లు మరియు రోడ్లు పునర్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.22, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

62/62- 33వ డివిజన్ లో సైడ్ డ్రెయిన్లు లేకపోవుట వలన చిన్నపాటి వర్షము వచ్చినా, రోడ్లు అన్నీ జలమయం అవుతున్నాయి. అక్కడ సైడ్ కాలువలు యిప్పుడు నిర్మించే అవకాశము లేనందున, ప్రతీ వీధిలో అ చివర ఈ చివర, రెండు చొప్పున పిట్లు నిర్మించుట వలన ఈ వర్షపు నీటిని డైవర్ట్ చేయడానికి అవకాశము వుంటుంది. కావున, డివిజన్ లో అత్యవసరముగా పిట్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.23, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

63/63- 60వ డివిజన్ వాంబే కాలనీ "C" బ్లాక్ వెనుక వున్న ఖాళీ స్థలము నందు కమ్యూనిటీ హాలు నిర్మించుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.24, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

64/64- 49వ డివిజన్ లో గల లోతట్టు రోడ్లు అనగా బి. శ్రీనివాస రావు వీధి, పెనుమాక దేవదాసు వీధి, అగ్గి మండలం వీధి, opp. రోడ్లను వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.25, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

65/65- 57వ డివిజన్ లో వాటర్ లైన్ వేయుటకుగాను రోడ్డు పగలకొట్టడము వలన గుంటలు ఏర్పడి, రోడ్డు మొత్తం పాడైపోయినది. కావున, గ్రేస్ పబ్లిక్ స్కూల్ రోడ్డు నుండి అమ్మ వారి గుడి రోడ్డు వరకు రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను. అమ్మ వారి గుడి రోడ్డు మరియు అపార్ట్మెంట్స్ రోడ్డు ను సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, భవన నిర్మాణాల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.26, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

66/66- 57వ డివిజన్ లో కల్వర్ట్ లు చాలా ప్రదేశములలో పాడైపోయినవి. ముఖ్యంగా డివిజన్ లో పెద్ద రోడ్ల నందలి కల్వర్ట్ లు పాడైపోయినవి. కుమార్ హోటల్ రోడ్డు మరియు స్కూల్ దగ్గర Care & Share వెనుక వైపు వరకు రోడ్లు కల్వర్ట్ లు మార్చవలసినదిగా మరియు కల్వర్ట్ లు విరిగిన చోట్ల ను గుర్తించి కల్వర్ట్ లు కట్టించవలసినదిగా కోరుచున్నాను.

***<u>ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ నుండి:</u>***

**<u>శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను ప్రజా ఫిర్యాదులప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.3, తేది.04-06-2025 నందు G.O.Ms.No.36 MA&UD (D) Department, dt.01-03-2024 గల ఉత్తర్వుల ప్రకారము సదరు ప్రతిపాదన లోని 15 మంది పారిశుధ్య కార్మికుల వేతనములు పెంపుదల చేయుటకు ఆమోదిస్తూ టెండరు షెడ్యూల్ నందు నిబంధనలను నిర్ధిష్టముగా పొందుపరచాలని తీర్మానించడమైనది.</u>**

67/67- విజయవాడ నగరపాలక సంస్థ 64 డివిజన్ల యందు పని చేయుచున్న శానిటేషన్ కార్మికులు 3454 మందికి రాష్ట్ర ప్రభుత్వం GO.Ms.No.36 MA&UD (D) డిపార్టుమెంటు, తేది: 01-03-2024 ప్రకారం నెల వేతనం రూ.21,000/- లు అమలు చేస్తున్నాము. జక్కంపూడి YSR కాలనీ నందు పనిచేస్తున్న 41 మంది ప్రవేట్ కంట్రాక్టు శానిటేషన్ కార్మికుల వేతనాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం GO.MS. No.36 ప్రకారం అమలు చేస్తున్నాము.

కానీ, విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ప్రతిష్ఠతను పరిరక్షిస్తూ నిత్యం శ్రమిస్తున్న 15 మంది శానిటేషన్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం GO.MS.No.36 ప్రకారం అమలు చేయకపోవడం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలందు పని చేయుచున్న శానిటేషన్ కార్మికుల వేతనాలు GO.Ms.No.36 MA & UD (D) డిపార్టుమెంటు, తేది: 01-03-2024 ప్రకారం క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్లుగా కేటగిరి-II ప్రకారం నెల వేతనం రూ.21,000/-లు అమలుపరచుటకు ఉత్తర్వులు జారీ చేసినందున మరియు ఒకే విధమైన శానిటేషన్ విధానం, పని గంటలు అమలు చేయుచున్నందున సమాన పనికి, సమాన వేతనం అమలు జరపాలని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నందున నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందు పని చేయుచున్న 15 మంది శానిటేషన్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం GO.Ms.No.36 MA & UD (D) ప్రకారం అమలు జరుపబడునట్లు కాంట్రాక్టు టెండర్ షెడ్యూల్ నందు నిబంధనలు నిర్దిష్టంగా పొందుపరచి అమలు జరపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

Note: GO.Ms.No.36 కాపీ జతపరచడమైనది.

**శ్రీమతి టి. జమలపూర్ణమ్మ, కో-ఆప్టెడ్ మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.4, తేది.04-06-2025 నందు తక్షణమే C.C రోడ్డు వేయుటకు ఆమోదించడమైనది.**

68/68- 57వ డివిజన్ లోని "చనుమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్ వంతెన" క్రింద వున్న శ్రీ కృష్ణ నగర్ (చల్లా వెంకయ్య వీధి) సి.సి. రోడ్డు నిర్మించవలసినదిగా ది.22.10.2022వ తేదీన తీర్మానము నెం.28/117 నందు రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనముల ప్రత్యేక కమిటీ నందు ఆమోదించి, కౌన్సిల్ నందు కూడా ఆమోదించినారు. మూడు సంవత్సరములు గడుస్తున్నా ఇంత వరకు రోడ్డు నిర్మించలేదు. స్థానిక ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. దీనిపై త్వరితగతిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

***లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నుండి:***

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.2, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

69/69- డివిజన్ వాంబే కాలనీ నందలి స్కూల్ సెంటర్ వద్ద హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కౌన్సిల్ వారి తీర్మానం నెం.482, తేది. 25-03-2025 న లైటింగ్ మరియు పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటి వారికి రిఫర్ చేయడమైనది).

**శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.3, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

70/70- 33వ డివిజన్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎ.ఎస్.ఆర్. పార్క్ నందు స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కౌన్సిల్ వారి తీర్మానం నెం.604, తేది.25-03-2025 న లైటింగ్ మరియు పార్క్ ల అభివృద్ధి ప్రత్యేక కమిటి వారికి రిఫర్ చేయడమైనది).

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.4, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

71/71- 43వ డివిజన్ పరిధిలో గల కరెంటు పోల్స్ రోడ్డునకు మధ్యలో ఉంటున్నాయి. అలా ఉండటము వలన Emergency Time లో Ambulence రావటానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది.

మరియు కరెంటు పోల్స్ కాలువలో ఉండుట వలన drainge కాలువలు తీయుటకు ఇబ్బందిగా ఉంటుంది.

కరెంటు పోల్స్ రోడ్డు మధ్యలో ఉండుట వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కరెంటు పోల్స్ తొలగించగలరని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.5, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

72/72- 43వ డివిజన్ పరిధిలో గల కనకదుర్గా రెడ్డి కాలనీ దగ్గర పార్క్ స్థలము ఉన్నది. ఆ ఖాళీ స్థలములో పార్క్ ను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రాగలరని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.6, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

73/73- 4వ డివిజన్ యందు కూడలి ప్రాంతములు చీకటిమయంగా ఉంటున్నవి. అటువంటి జంక్షన్ ల యందు హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.8, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

74/74- 17వ డివిజన్ లో 70 Wats Lights మొత్తం 10 లైట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.9, తేది.04-06-2025 నందు రేషనలైజ్ చేసి, ఎక్కడ వర్కర్స్ అవసరమైతే అక్కడ కార్మికులను ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది :</u>**

75/75- విజయవాడ నగరపాలక సంస్థ స్ట్రీట్ లైటింగ్ విభాగము నందు పర్మినెంట్ మరియు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఆప్కాస్ సిబ్బంది తక్కువగా ఉండుట వలన స్ట్రీట్ లైటింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించబడుట లేదు. ప్రస్తుతం వర్షా కాలంలో ఈదురు గాలులు, వర్షాలకు స్ట్రీట్ లైటింగ్ సమస్యలు ఎక్కువగా వచ్చుచున్నవి.

కావున, వీధి లైటింగ్ విభాగం నగరపాలక సంస్థ 3 సర్కిల్స్ నందు అదనంగా 45 మంది కార్మికులను (ఒక్కొక్క సర్కిల్ కి 25 మంది చొప్పున) నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ M.L.A గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.10, తేది.04-06-2025 నందు వాకింగ్ ట్రాక్, ఉద్యానవనము నిర్మాణమునకు ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది.</u>**

76/76- సంగీత స్వర చక్రవర్తి సరిగమల రారాజు, పద్మ విభూషణ్ శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణ గారు వారి ప్రధాన గురువులు సాక్ష్యాత్ త్యాగరాజు – స్వరూపులు సంగీత సామ్రాట్ గాయక సార్వభౌమ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారు మన రామకృష్ణాపురంలో నివసించడం మన అందరి సుకృతము, వారు నివసించడం ద్వారా ఈ ప్రదేశానికి రామకృష్ణాపురంగా పేరు గాంచినది. కనుక మన భవిష్యత్ తరాలకు స్ఫూర్తి గా వుండాలని శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు గారిని గౌరవించుకుంటూ వారి విగ్రహ ఏర్పాటు మరియు వాకింగ్ ట్రాక్,

ఉద్యానవనం నిర్మాణం కొరకు, రామకృష్ణాపురం, దేవినగర్ ఎంట్రన్స్, బుడమేరుని ఆనుకొని రైల్వే బ్రిడ్జి వరకు వున్న కట్ట ప్రదేశములో ఏర్పాటుకు ప్రతిపాదించుచున్నాను.
(కౌండిన్య సనాతన సమితి వారి లేఖను యిందుతో జతపరచడమైనది).

**శ్రీమతి పుప్పాల నరసకుమారి, 21వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.11, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

77/77 21వ డివిజన్ లో రిటైనింగ్ వాల్ నిర్మించినపుడు పద్మావతి ఘాట్ వద్ద గల వై.యస్. రాజశేఖర్ రెడ్డి పార్కు కొంత భాగం అడ్డంగా ఉండుట వలన విగ్రహమును ప్రక్కకు జరిపి వాల్ నిర్మాణం పూర్తి చేయడం జరిగినది.

పార్కును అభివృద్ధిపరచి సదరు పార్కులో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహమును నెలకొల్పవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(యధా విధిగా ఏర్పాటు చేయవలసినదిగా)

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.12, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

78/78- 60వ డివిజన్ వాంబే కాలనీ "B" బ్లాక్ గ్రౌండ్ నందు పార్కు మరియు పిల్లలకు అట వస్తువులు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

***మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ నుండి:***

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియు సి..పి.యం. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.2, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

79/79- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వంటింటి గ్యాస్ దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ బండలు సప్లై చేయుచూ గ్యాస్ ఖర్చు నిధులన్నియూ లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్లునకు తక్షణమే జమ అగునట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియు సి..పి.యం. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.3, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

80/80- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కూటమి ప్రభుత్వం 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రణాళికగా ప్రకటించిన సూపర్-6 పథకాలు నందు ప్రతి మహిళా APSRTC బస్సు నందు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయినది. కావున, రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మహిళలు ఉచిత బస్సు ప్రయాణ పథకమును వెంటనే అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియు సి..పి.యం. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.4, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

81/81- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్-6 ఎన్నికల ప్రణాళిక నందు రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధించుటకు "గృహిణి పథకం" ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.1,500/-లు ఉచితంగా పంపిణీ చేస్తామని హామీ యిచ్చినది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి

అయినది.  కావున, ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న "గృహిణి పథకం" ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియు CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.5, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

82/82- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయినది.  2024 సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ ముందు కాలం నుండి అర్హులైన వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ వంటి సామాజిక సంక్షేమ పెన్షన్లు మంజూరు ప్రక్రియను నిలుపుదల చేసినది.  నేటికీ అర్హులైన లబ్ధిదారులు పెన్షన్ల కొరకు సచివాలయాల వద్ద తీవ్ర యిబ్బందులు వ్యక్తం చేయుచున్నారు.

కావున, రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ తదితర సామాజిక సంక్షేమ పెన్షన్ల ను అర్హులైన వారందరికీ వెంటనే మంజూరు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

***<u>క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నుండి:</u>***

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.3, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

83/83- ప్రముఖ రాజకీయ నాయకుడు మన ప్రియతమ M.L.A., ప్రజా నాయకుడు అయినటువంటి శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు గారు 2014 నుంచి 2019 సంవత్సరాల కాలంలో M.L.A. గా ఉన్నప్పుడు వాంబే కాలనీ యార్డ్ కి రావాల్సి ఉంటే, చుట్టూ తిరిగి రావాల్సి ఉండేది.  కానీ ఆయన చొరవ తీసుకొని ప్రజల యొక్క సౌలభ్యం కొరకు త్వరితగతిన రాక-పోకలు (ట్రాన్స్పోర్టేషన్) జరగటానికి ఆయన పట్టుదల తోటి వాంబే కాలనీ యార్డ్ రోడ్డు నిర్మాణం 2015 లో చేయటం జరిగింది.  స్థానిక కార్పొరేటర్ అయినటువంటి నేను మరియు స్థానిక ప్రజల నుంచి వచ్చినటువంటి వినతుల మేరకు, నా తరపున మరియు ప్రజల తరపున నేను ఈ రోడ్డుకి అనగా వాంబే కాలనీ యార్డ్ రోడ్డుకి "శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు రోడ్డు" గా పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.
*(స్థానికులు సంతకాలు చేసిన లెటర్ ను జతపరచడమైనది)*
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.456, తేది: 25-03-2025 నందు "క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ" నకు రిఫర్ చేయడమైనది).

**<u>శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ M.L.A గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.4, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

84/84- కొత్త రాజరాజేశ్వరీ పేట, 57వ డివిజన్, విజయవాడ నగరపాలక సంస్థ లోని ప్రభుత్వ అపార్టుమెంట్ల వెనుక భాగంలో ఉన్న ప్రైవేట్ భూములను వ్యక్తిగతముగా స్థలములు కొనుగోలు చేసి, విజయవాడ నగరపాలక సంస్థ వారిచే, గృహములు నిర్మించుకొనుటకు అనుమతులు పొంది, ఇల్లు నిర్మించుకుని గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్నటువంటి ప్రజల అభీష్టం మేరకు ఈ ప్రాంతమునకు "మోడ్రన్ కాలనీ" గా పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను.
*(సంతకములు చేసిన కాలనీ వాసుల లేఖ జతపరచడమైనది.)*
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.464, తేది: 25-03-2025 నందు "క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ" నకు రిఫర్ చేయడమైనది).

**<u>శ్రీ వల్లూరి N.D.S సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.5, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

85/85- 33వ డివిజన్ లో ఉన్న వీధులకు Door Number లు మరియు వీధి పేర్లు సూచించే బోర్డులు లేవు. దీనివలన ప్రజలు ఏ వీధి లోకి వెళ్ళాలి అనేది తెలియటంలేదు. స్థానికంగా ఉన్న ఒక వైద్య సేవా సంస్థ వారు "శర్వాణీ లేబరేటరీ & ఎక్సరే" సంస్థ వారు ప్రతి వీధికి Name Boards వీధి పేరు, డోర్ నెంబరు మరియు ఏరియా పేరు వ్రాసి దాని క్రింద వారి సంస్థ పేరుతో అన్ని రోడ్లకు బోర్డులు పెట్టటానికి ముందుకు వచ్చారు. కావున ప్రజల కోరిక మేరకు అన్ని రోడ్లకు ఆ బోర్డులు పెట్టటానికి ఆ సంస్థకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.473, తేది: 25-03-2025 నందు "క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ" నకు రిఫర్ చేయడమైనది).

**<u>శ్రీ బాలి గోవింద్, 36వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.7, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

86/86- 36వ డివిజన్ లో వున్న పాత న్యూ ఇండియా హొటల్ సెంటర్ అనగా లేపాక్షి మరియు రెడ్ క్రాస్ సంస్థ మధ్య గల రోడ్డు సెంటర్ నందు డివైడర్ భాగమున కీ.శే.వంగవీటి మోహనరంగా విగ్రహమును నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా రంగా గారి అభిమానులు ఒక విజ్ఞాపన పత్రం ఇచ్చియున్నారు.

అనేక రకాల ఉద్యమములను "రంగా" గారు గాంధీనగర్ సెంటర్ లో ప్రారంభించినారు. కావున సదరు ప్రాంతములో కీ.శే.రంగా గారి విగ్రహం నిర్మించుట భావ్యంగా భావిస్తూ అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.487, తేది: 25-03-2025 నందు "క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ" నకు రిఫర్ చేయడమైనది).

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.10, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

87/87- 4వ డివిజన్ యందు సి.టి.ఓ. కాలనీ ప్రక్కన N.A.C. వెనుక వైపు దేవినేని బాజీ ప్రసాద్ రోడ్డు తూర్పు వైపున రోడ్డు నెం.I, రోడ్డు నెం.II, రోడ్డు నెం.III Dead End Roads. ఈ కాలనీ ఏర్పడి షుమారు 4 దశాబ్దములు అవుచున్నది. ఇప్పటి వరకు ఈ కాలనీకి పేరు లేదు. ఆ కాలనీవాసుల యొక్క కోరిక మేరకు శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులు గారి కాలనీ గా నామకరణం చేసి బోర్డులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ ప్రతిపాదనతోపాటు కాలనీ వాసుల యొక్క సంతకములు చేసిన విజ్ఞాపన పత్రమును కూడా అందజేయుచున్నాను.

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.12, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

89/89- న్యూ రాజ రాజేశ్వరి పేటలో G+3 Apartments దగ్గర స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహము నెలకొల్పుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.13, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

90/90- డివిజన్ పరిధిలోని కాపులు మరియు వంగవీటి మోహన రంగా అభిమానుల కోరిక మేరకు న్యూ రాజరాజేశ్వరి పేటలో వంతెన దిగువన శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహం ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.14, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

91/91- న్యూ రాజరాజేశ్వరి పేట పోలీస్ స్టేషన్ ఎదురు 20-4/1-43 గల వీధికి స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు స్వర్గీయ "శ్రీ లంకలపల్లి నీలవేణి వీధి" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

పేద ప్రజల కొరకు ఉచిత హోమియోపతి మందుల పంపిణీ మరియు చాలా మంది పేద ప్రజలకు అన్నదానము, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమములు, చిన్నారులకు భగవద్గీత మరియు విష్ణు సహస్రనామం నేర్పించుట వంటి అనేక సేవా కార్యక్రమాలలో లంకలపల్లి నీలవేణి గారు కృషి చేసినారు. కావున, వారి జ్ఞాపకార్థము ఆమె నివాసం ఉండే వీధికి " **శ్రీ లంకలపల్లి నీలవేణి వీధి**" గా నామకరణం చేయుటకు స్థానికులు అంగీకారం తెలుపుతూ స్థానికుల సంతకాలతో కూడిన లేఖను ఇందుతో పాటుగా జత పరచడమైనది.

**<u>శ్రీమతి అత్తులూరి ఆదిలక్ష్మి, 48వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.18, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

92/92- 48వ డివిజన్ లో బ్రహ్మం గారి మఠం పైన నూతనంగా నిర్మించిన కమ్యూనిటి హాలుకు మాజీ శాసన సభ్యులు, కార్మిక నాయకులు శ్రీ పోతిన చిన్నగారి స్మారకంగా "**శ్రీ పోతిన చిన్నా కమ్యూనిటి హాలు**" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.19, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

93/93- గుణదల 1వ డివిజన్ పరిధిలో దీపా నివాస్ ఎదురు రోడ్డుకి స్థానిక ప్రజల కోరిక మేరకు **"తమ్మా వీరారెడ్డి (లేటు)"** గారి పేరును పెట్టవలసినదిగా కోరుచున్నాను.
(స్థానికుల సంతకాలతో కూడిన లేఖను ఇందుతో పాటుగా జత పరచడమైనది).

**<u>శ్రీమతి ఉద్దంటి సునీత, 1వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.20, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

94/94- గుణదల 1వ డివిజన్ పరిధిలో సర్వే నెం.139/2, డోర్ నెం.49-4-1/10 గల వీధికి స్థానిక ప్రజల కోరిక మేరకు "**బత్తుల సింహాచలం (లేటు)"** గారి పేరును పెట్టవలసినదిగా కోరుచున్నాను.
(స్థానికుల సంతకాలతో కూడిన లేఖను ఇందుతో పాటుగా జత పరచడమైనది).

**<u>శ్రీమతి ఇసరపు దేవి, 57వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.21, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ స్థానిక కార్పొరేటర్ గారి సవరణ ప్రతిపాదనసుసరించి "అమరజీవి పొట్టి శ్రీరాములు వీధికి బదులుగా భారత్ సింధూర్ వీధి" గా నామకరణము చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

95/95- 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట నందలి ప్లాట్ నెం.2450 నుండి ప్లాట్ నెం 2643 : నెయ్యి ఫ్యాక్టరీ రోడ్డు చివర వరకు గల సందుకు ఇప్పటి వరకు ఏ విధమైన పేరు పెట్టియుండలేదు. ఆ ప్రాంత స్థానికుల కోరిక మేరకు అ సందుకు అమరజీవి పొట్టి శ్రీరాములు వీధిగా పేరు పెట్టుటకు స్థానికులు నిర్ణయించినారు.

కావున, సదరు వీధి **"అమరజీవి పొట్టి శ్రీరాములు వీధి"** గా నామకరణం చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**స్థానికుల సంతకములతో కూడిన జాబితాను జతపరచటమైనది**.

(ఈ అంశము పై **"అమరజీవి పొట్టి శ్రీరాములు వీధి"** పేరుకు బదులుగా **"భారత్ సింధూర్ వీధి"** గా నామకరణం చేయుటకు సవరణ తీర్మానము జరిగినది.)

**<u>శ్రీమతి బెల్లం దుర్గ, డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.22, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

96/96- స్థానికంగా ఉన్న "రంగా పార్కు" నందు కొత్తగా నిర్మించిన గది (రూమ్) ని **"కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా రీడింగ్ రూమ్"** గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ది.04.06.2025న జరిగిన క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశములో చైర్మన్ గారి ఆమోదముతో ప్రవేశపెట్టబడిన అదనపు అంశమునకు, వారి తీర్మానము నెం.23, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

97/97- శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ డివిజన్ కార్పోరేటర్ గారు విజయవాడ శ్రీనగర్ కాలనీ, భారతీ నగర్ సౌత్ రోడ్డు, 4వ డివిజన్ యందు డోర్ నెం.54-14-14/2A, 54-14/8-69, 69A, 54-14/8-67 డోర్ నెంబర్లు గల వీధికి ఇప్పటి వరకు ఎటువంటి పేరు పెట్టి యుండలేదు. కావున, సదరు వీధికి, కాలనీ పెద్దలు, విజయవాడ నగర ప్రముఖులు, మోటారు రంగంలో పేరు గాంచిన వ్యక్తి లారీ ఓనర్స్ అసోసియేషన్ ద్వారా అనేక మయినటువంటి ప్రజాహిత కార్యక్రమములు చేపట్టిన వ్యక్తి గౌరవనీయులు "శ్రీ పర్వతనేని సత్యనారాయణ వర ప్రసాద్ రావు" గారి పేరిట సదరు వీధికి పేరు పెట్టుటకు ప్రతిపాదించియున్నారు. అందుపై క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెంబరు: 19, తేది: 29.06.2024 నందు "సదరు వీధికి గతములో ఎటువంటి పేరు లేదని రికార్డులను పరిశీలించి తదుపరి సమావేశములో వుంచవలసినది"గా తీర్మానించియున్నారు.

**ఆఫీసు సూచన**

అందుపై టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము భూమిపై తనిఖీ చేయగా, సదరు డోర్ నెం.54-14-14/2A, 54-14/8-69, 69A, 54-14/8-67 లు గల రోడ్డు నందు గతములో SBI బ్యాంకు కలదని అందువలన సదరు వీధిని భారతీ నగర్ 1వ లైను/SBI రోడ్డు/ బ్యాంక్ స్ట్రీట్/ స్టేట్ బ్యాంకు రోడ్డు గా పిలవబడుచున్నదనియు, ప్రస్తుతము సదరు SBI బ్యాంక్ లేదని మరియు సదరు వీధికి ఎటువంటి పేరు లేదనియు సదరు వీధికి స్థానిక ప్రజలు "శ్రీ పర్వతనేని సత్యనారాయణ వర ప్రసాద్ రావు వీధి" గా నామకరణము చేయుటకు అంగీకారము తెలియజేసియున్నారని కావున, గౌరవ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన ప్రకారము సదరు వీధికి "శ్రీ పర్వతనేని సత్యనారాయణ వర ప్రసాద్ రావు వీధి" గా పేరు పెట్టుటకు గాను ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టము 1955 నందలి సెక్షన్ 418 ననుసరించి గౌరవ కౌన్సిల్ వారి అనుమతి పొందవలసియున్నదని తెలియజేయుచూ క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-118623/2024 - E.No.72618)

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.24, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

98/98- 24వ డివిజన్ లో శిఖామణి సెంటర్ నుండి కస్తూరిభాయి పేట రెడ్ సర్కిల్ వరకు కీ.శే. కుక్కల యేసు గారి పేరు పెట్టవలెనని స్థానిక ప్రజల విన్నపం.

ఆయన విద్యావంతుడు గుణవంతుడు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడు. డివిజన్ ప్రజలకు అన్ని సమస్యలలో తోడుగావుంటూ, తన యొక్క సహాయ సహకారాలు అందించే మంచి మనస్సు వున్న నాయకుడు. స్థానిక ప్రజల ఇళ్ళ పట్టాల విషయంలో ఆయన చేసిన కృషి మరువలేనిది. ఆయన చేసిన త్యాగమునకు గుర్తుగా స్థానిక ప్రజల విన్నపం మేరకు శిఖామణి సెంటర్ నుండి కస్తూరిబాయి పేట రెడ్ సర్కిల్ వరకు (డోర్. నెం.35-1-1 నుండి 35-1-8 వరకు మరియు 35-5-5/2 నుండి 35-5-15 వరకు) "కీ.శే. కుక్కల యేసు" గారి పేరు పెట్టవలెనని ప్రతిపాదించుచున్నాను. స్థానికుల సంతకములు మరియు వారి యొక్క ఆధార్ కార్డుల నకళ్లను యిందుతోపాటు జతపరచడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, డిప్యూటీ మేయర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.25, తేది.04-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

99/99- విజయవాడ నగర పరిధిలోని 64వ డివిజన్ పాత కంట్రిక నందు మన కార్పోరేషన్ కు 55 సెంట్లు స్థలము కలదు. దాని చుట్టూ ఫెన్సింగ్ వేసి రోడ్డు ప్రక్క కొంత భాగాన్ని మెరక చేయించి Open Zym ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

***పారిశుధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ నుండి:***

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను పారిశుద్ధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.2, తేది.05-06-2025 నందు శానిటేషన్ సిబ్బందికి పెంపుదల చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

100/100- 4వ డివిజన్ అనేకమైనటువంటి కాలనీల యొక్క సముదాయముతో, విస్తీర్ణంలో చాలా పెద్దదిగా వుండి, ఒకే శానిటరీ డివిజన్ గా ఉండి, తక్కువ మంది శానిటరీ సిబ్బందితో వున్నది. కావున, నార్మ్స్ ప్రకారము శానిటరీ డివిజన్ ను 2 గా విభజించి, పారిశుధ్య కార్మికులను పెంచవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను పారిశుద్ధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.3, తేది.05-06-2025 నందు ప్రత్యేక కమిటీ తీర్మానమును ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

101/101- విజయవాడ నగరపాలక సంస్థ విస్తీర్ణం, నగర జనాభా విపరీతంగా పెరగడం వలన శానిటేషన్ సమస్యలు ఎక్కువగా వచ్చుచున్నవి. నగరంలో పర్మినెంటు కార్మికులు రిటైర్డ్ కావడం వలన మరియు ఆప్కాస్ కార్మికులు కొందరు విధులకు గైర్హాజరు అవుట వలన సిబ్బంది కొరత ఏర్పడి, శానిటేషన్ సమస్యలు పరిష్కరించబడుటలేదు. రాబోవు వర్షా కాలం శానిటేషన్ సమస్యల వలన నగర ప్రజలు విష జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు గురికాకుండా నివారించుటకు పారిశుధ్య కార్మికులను అదనంగా నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను పారిశుద్ధ్యం, ఆరోగ్య ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.4, తేది.05-06-2025 నందు తుది నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :**

102/102- విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ తదితర విభాగాలలో పనిచేస్తున్న (ఆప్కాస్) కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల వయస్సు 60 సంవత్సరములు నిండిన వారిని అర్ధంతరంగా విధుల నుండి తొలగించడం వలన ఆ పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక, మానసిక క్షోభ కు గురి అవుచూ, వారి కుటుంబాలు జీవనోపాధి కోల్పోవుచున్నారు. వారికి పెన్షన్ లభించదు.

కావున, 60 సంవత్సరముల వయస్సు నిండిన కారణంగా విధుల నుండి తొలగిస్తున్న కార్మికుల కుటుంబాలలో ఒక సభ్యునకు నగరపాలక సంస్థ నందు ఉపాధి అవకాశం కల్పించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

***<u>మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నుండి:</u>***

**<u>శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.2, తేదీ.05-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

103/103- విజయవాడ నగరంలో నిత్యం ఎన్నో వేల మంది ప్రజల రాకపోకలు సాగిస్తున్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యులుగా మేము నగరంలో కొన్ని ప్రాంతాలలో పర్యటించి సమస్యలు తెలుసుకొంటున్న సందర్భంలో చాలా మంది ప్రజలు త్రాగు నీటి సమస్య చెప్పటం జరిగింది.

కావున నగరంలో ప్రతి సెంటర్ లో త్రాగు నీటి సదుపాయం ఉచితంగా నిత్యం అందించే చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.3, తేదీ.05-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

104/104- 4వ డివిజన్ యందు అనేక కాలనీలలో Manholes నిరంతరము పొంగుచున్నవి. దీనివలన చాలా అసౌకర్యముగా ఉంటున్నది. కావున, సదరు Manholes పొంగకుండా సరియైనటువంటి చర్యలు గైకొనవలసినదిగా ట్రంక్ లైన్స్ క్లీనింగ్ చేయించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.4, తేదీ.05-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

105/105- 7వ డివిజన్ లోని శివగిరి కొండ నుండి పడమటి వారి వీధి వరకు నూతనంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైన్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.5, తేదీ.05-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

106/106- 7వ డివిజన్ లోని కనుమూరు దేవనంద రోడ్డు యందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైన్ ను నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.6, తేదీ.05-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

107/107- 7వ డివిజన్ లోని మొగల్ రాజపురం పరస రాజరత్నం రోడ్డు నందు నూతనంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైన్ ను నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.7, తేది.05-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుjui09ijk++opjl'టకు తీర్మానించడమైనది :</u>**

108/108- 7వ డివిజన్ లబ్బీపేట తెంటు వారి వీధి నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి N.D.S. సత్యనారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.9, తేది.05-06-2025 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది :</u>**

109/109- 33వ డివిజన్ అమృత్ స్కీమ్ లో భాగంగా అన్ని ఇళ్ళ కు కనెక్షన్స్ సక్రమంగా యివ్వలేదు. దీనివలన పైప్ లైన్లకు లీకులు ఏర్పడి, ఇళ్ళకు నీరు రాకపోవడం జరుగుచున్నది. ఈ విషయమై కార్పొరేషన్ వాటర్ వర్క్స్ వారికి ఫిర్యాదు చేస్తే అది అమృత్ పథకం ద్వారా జరిగిన పనులు కావున అమృత్ పథకం వాళ్ళే చేయాలని చెప్పుచున్నారు. రెండు శాఖల మద్య సమన్వయ లోపము వలన ప్రజలకు మంచి నీరు లేకుండా జరుగుచున్నది. కావున, వాటర్ లైన్ నిర్వహణ మరియు రిపేర్లను వి.యం.సి. సిబ్బంది ద్వారా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda –U/s. 88(J) for the Council Meeting Dt.13-06-2025.**

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

**శ్రీ వెంకట సత్యనారాయణ, YSR CP ఫ్లోర్ లీడర్ మరియు 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

110/110- కరోనా మరలా విజ్రుంభిస్తుందని పలు రాష్ట్రాలలో ప్రజలకు ప్రభలుతుందని ప్రకటనల రూపంలో మనకు తెలుస్తుంది.

సదరు పరిస్థితుల నుండి మన విజయవాడ నగర ప్రజలను కాపాడుకొనుటకు ముందస్తు చర్యలను తీసుకొని ప్రజలను చైతన్యపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

111/111- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు గత 20 సంవత్సరములుగా అమ్మ ప్రేమా ఆధరణ సేవా సంస్థను ప్రారంభించి అనాధ వృద్ధులను చేరదీసి వారికి పోషణ మరియు వారు ఉండుటకు ఇల్లు అద్దెకు తీసుకొని షుమారుగా 70 మంది వృద్ధులకు ఆశ్రమం కల్పిస్తున్నారు.

వీరికి వాంబే కాలనీ జి బ్లాక్ UPHC ప్రక్కన గల నిరూపయోగముగా ఉన్న ఖాళీ స్థలము 100 గజాలను కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

112/112- వాంబే కాలనీ 60వ డివిజన్ నందు హైస్కూల్ కు నూతనముగా నిర్మించబడిన పై అంతస్తుకు పెయింటింగ్ మరియు మరమ్మతులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, టి.డి.పి. ఫ్లోర్ లీడర్ & 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

113/113- విజయవాడ నగరపాలక సంస్థ నందు వివిధ విభాగములలో పనిచేస్తూ రిటైర్డ్ అవుతున్న అప్కాస్, కాంట్రాక్టు ఇతర విభాగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను కార్పొరేషన్ లోని ఉన్నతాధికారులు, నాయకులలో ఒక కమిటి అనగా CE / CMHO/ EOA/ AC (G) మరియు ఫ్లోర్ లీడర్ల తో కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటి నిర్ణయం మేరకు పోస్టుల భర్తీ జరగాలని కోరుచున్నాము. ఆ కమిటి నందు ట్రేడ్ యూనియన్ నాయకులకు కూడా సముచిత స్థానం కల్పించాలని కోరుచున్నాము.

114/114- విజయవాడ నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ నందు గత సంవత్సర కాలంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎవరూ లేనందున కేవలం AMOH గారితో ఇంచార్జి భాద్యతలను అప్పగించటం జరుగుతున్నది. సత్వరమే ప్రభుత్వం వారికి, అలాగే కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంటు వారిని స్వయంగా సంప్రదించి D.O లెటర్ వ్రాసి సదరు CMHO పోస్ట్ భర్తీకి చర్యలు గైకొనవలసినదిగా కోరుచున్నాను.

కావున రెగ్యులర్ CMHO గారిని నియమించే వరకు ఇంజనీరింగ్ SE (Works) లేక SE (Projects) లేక చీఫ్ ఇంజనీరు గారి ద్వారా హెల్త్ సెక్షన్ నడుపుటకు చర్యలు తీసుకొవలసినదిగా కోరుచున్నాను.

115/115- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ విభాగములలో పనిచేయుచున్న కాంట్రాక్టు వర్కర్లు అనారోగ్యంతో చనిపోవుచున్నారు. సదరు వర్కర్ల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించుచున్నారు. కానీ కుటుంబ సభ్యులు అంటే రక్త సంబంధీకులు, కొడుకు, కూతురు మాత్రమే వస్తారు. కానీ పర్మినెంట్ వర్కర్లకు కూడా అవకాశం లేని విధంగా కోడళ్ళు, అల్లుళ్ళు, మనవళ్ళు, మనవరాళ్ళు ఇలా దూరపు చుట్టాల పేరుతొ ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా పోస్టింగ్ లు జరిగి ఉన్నాయి. గత రెండు సంవత్సరాల కాలంగా జరిగిన ఇటువంటి చర్యలపై విచారణకు ఆదేశించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి మహమద్ రెహనా నాహిద్, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

116/116- 19వ డివిజన్ లో 2023వ సంవత్సరంలో Y.V. Rao Hospital రోడ్డు లో షాదిఖానా నిర్మాణం ప్రారంభించినారు. అయితే 2024 లో ఎలక్షన్ కోడ్ సందర్భంగా నిర్మాణం నిలిచిపోయినది. దాదాపుగా సంవత్సర కాలం కావస్తున్నది. మరలా తిరిగి నిర్మాణం మొదలు కాలేదు, మరలా తిరిగి త్వరితగతిన షాదిఖానా నిర్మాణం మొదలు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

117/117- 19వ డివిజన్ ఫకీర్ గూడెంలో ఒక కమ్యూనిటీ రూమ్ లో అంగన్ వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. అయితే SHG గ్రూప్ కు సంబంధించి కార్యకలాపాలు నిర్వహించటానికి డివిజన్ మొత్తంలో ఎక్కడా ఒక చిన్న గది కూడా లేక ఇబ్బంది పడుచున్నారు. కావున ఫకీర్ గూడెం లోని కమ్యూనిటీ హాల్ పైన ఒక గదిని SHG కార్యకలాపాలు కోసం నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, సి.పి.యం. ఫ్లోర్ లీడర్ మరియు 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

118/118- విజయవాడ నగర జనాభా విస్తీర్ణం పెరిగినది. నగరానికి అతి చేరువలో రాజధాని అమరావతి రాష్ట్ర సచివాలయం ఉండుట రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయములు, రాష్ట్ర మంత్రులు తదితర కార్యాలయములు నగరంలో ఉన్నవి.

ప్రస్తుత వర్షాకాలంలో నగరంలో దోమలు విజ్రుంభణ ఎక్కువగా ఉంటుంది. కావున దోమల నివారణకు అవసరమైన మలేరియా సిబ్బందిని అధనముగా నియమించుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

119/119- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు వాహనాల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ సంబంధిత డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్ లు, హెల్పర్స్ తక్కువగా ఉన్నారు. దీనివలన కొన్ని వాహనాలు వినియోగమునకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుచున్నవి.

కావున నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందున్న వాహనాలు పూర్తి వినియోగంనకు అవసరమైన డ్రైవర్లు, క్లీనర్లు మెకానిక్ లు, హెల్పర్స్ అదనంగా నియమించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కొరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

120/120- వాంబే కాలనీ 60వ డివిజన్ ఎక్సెల్ ప్లాంట్ నందు నూతనముగా నిర్మించిన అపార్ట్ మెంట్ మధ్యలో డస్ట్ లేక పోవటం వలన నీరు నిలిచిపోతుంది. కావున డస్ట్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

121/121- డివిజన్ లో గల PHC లో 2 లాబ్స్ కలవు. మెయిన్ రోడ్డు ప్రక్కనే PHC ఉండుట వలన వేడి ఎక్కువగా వస్తున్నందున టెస్టింగ్ కి కావలసిన equiptments వేడెక్కి పాడైపోతున్నాయి. కనుక 2 ఎ.సి లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-**

122/122- 30వ డివిజన్ లో పందులు అధికంగా తిరుగుతున్నాయి. గతంలో వీటి మీద నియంత్రణ ఉండేది. గతంలో కొంత మేరకు నియంత్రించగలిగాము. మరల అధికముగా అన్ని ప్రాంతములలో తిరుగుచున్నవి. వీటి నివారణకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి, టి.డి.పి. ఫ్లోర్ లీడర్ మరియు 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

123/123- 23వ డివిజన్, సూర్యారావు పేట నందు కొన్ని రోడ్లు బాగా గుంటలు పడి స్థానికులకు చాలా ఇబ్బందిగా ఉంది. కావున వీటికి కొత్త సి.సి రోడ్లు వేయవలసినదిగా కోరుచున్నాను.

సి.సి రోడ్ వేయవలసిన రోడ్లు :

1. వేమూరు వారి స్ట్రీట్ కి నరసింహనాయుడు వీధి నుండి రోడ్డు చివరి వరకు షుమారుగా 70 మీటర్లు వరకు
2. బోయపాటి వారి వీధికి కొత్త సి.సి. రోడ్డు డోర్నకల్ రోడ్డు నుండి పీసపాటి వారి వీధి వరకు 120 మీటర్లు రోడ్డు
3. సూర్యనారాయణ వీధికి కొత్త సి.సి. రోడ్ నరసింహ నాయుడు వీధి దగ్గర నుండి గోవిందరాజుల నాయుడు వీధి వరకు షుమారుగా 110 మీటర్లు.

124/124 – 23వ డివిజన్ లెనిన్ సెంటర్ లోని హేరా టీ స్టాల్ రోడ్ కి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. డోర్ నెంబర్ 27-1/3-1 నుండి 27-1/3-3 వరకు హేరా టీ స్టాల్ నుండి బీసెంట్ రోడ్ పార్కింగ్ వరకు రోడ్ కి నా తండ్రి గారైన స్వర్గీయ " నెలిబండ్ల అమృత్ రాజు రోడ్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

నా తండ్రి గారు కాలం చేయక ముందు స్థానిక లెనిన్ సెంటర్ లో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు పేదలకి అన్నదానం, చలివేంద్రాలు బట్టల పంపిణి కార్యక్రమములు చేసియున్నారు. ఈ ప్రాంతములో మంచి గుర్తింపు పొంది ఉన్నారు. ఈ ప్రాంతము అంతా వాణిజ్య ప్రాంతము . కావున ఈ రోడ్ కి " నెలిబండ్ల అమృత్ రాజు రోడ్" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(Note: స్థానిక ప్రజల, వ్యాపారస్తుల యొక్క ఎటువంటి అభ్యంతరం మాకు లేదనే పత్రము, సంతకాలతో వున్న పత్రము జతపరచడమైనది. )

**<u>శ్రీ బొండా ఉమామహేశ్వరరావు, సెంట్రల్ నియోజక వర్గ శాసన సభ్యులు గారి ప్రతిపాదనలు :-</u>**

125/125- విజయవాడ లోని వాంబే కాలనీ లో ఉన్న ఎక్సెల్ ప్లాంట్ వద్ద మినీ RTC బస్ స్టాండ్ కోసం, మంజూరు చేసిన స్థలమును చేపల మార్కెట్ గా కేటాయించవలసినదిగా కోరుచున్నాను. చేపల మార్కెట్ తాజా సీఫుడ్ ను అందించడం ద్వారా మరియు స్థానిక వాణిజ్యాన్ని పెంచడం ద్వారా సమాజం యొక్క అవసరాలను తీర్చడమే కాకుండా, ఈ ప్రాంతం యొక్క మొత్తం చైతన్యం మరియు వినియోగాన్ని కూడా పెంచుతుంది. మినీ ఆర్ టి సి బస్ స్టాండ్ ప్రతిపాదనను రద్దు చేయడం ద్వారా, ఇక్కడి నివాసితుల అవసరాలను బాగా ప్రతిబింబించేలా మరియు స్థానిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి మేము ఈ స్థలాన్ని పునరావృతం చేయవచ్చు. ఈ అభ్యర్థన పరిగణనలోకి తీసుకోవాలని వాంబే కాలనీలో ఉన్న ఎక్సెల్ ప్లాంట్ వద్ద మినీ ఆర్.టి.సి బస్ స్టాండ్ కోసం, మంజూరు చేసిన స్థలమును చేపల మార్కెట్ గా కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(విజయవాడ అర్బన్ చేపల హోల్ సెల్ వ్యాపారుల సంక్షేమ సంఘము వారి లేఖ జతపరచడమైనది.)

126/126- ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ లోక్ సభ సభ్యుడు, మాజీ MLA అయినటువంటి స్వర్గీయ శ్రీ మండలి వెంకట కృష్ణారావు, గాంధేయ సూత్రాలను తన జీవితం ద్వారా అనుసరించాడు. కృష్ణా జిల్లాలోని దివి సీమలో భవదేవరపల్లి వున్న మహంకాళమ్మ, 15 సం.ముల వయస్సు లో వున్న విద్యార్థి నాయకుడుగా, 1942 లో అతను జాతీయ విద్యార్థి సమైఖ్యలో చురుకైన సభ్యుడుగా మరియు అవనిగడ్డ బ్రాంచి అధ్యక్షుడిగా ఎన్నికైనారు. ఫిబ్రవరి 1957వ సం. లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మచిలీపట్టణం నియోజక వర్గము నుండి లోక్ సభ సభ్యుడుగా ఎన్నికయ్యారు. అతను 1972వ సం.ములో జరిగిన సాధారణ ఎన్నికలలో MLA గా అవనిగడ్డ నియోజకవర్గం నుండి, ఒక వారం సుదీర్ఘ ప్రపంచ తెలుగు సమావేశం ఏప్రిల్ 12, 1975; ఏప్రిల్ 18, 1975 లో హైదరాబాదులో మొదటిసారి తెలుగు మాట్లాడే ప్రజల చరిత్రలో నిలిచినది. దీని కోసం శ్రీ యం.వి. కృష్ణా రావు, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. అయన మరణించి దశాబ్దాలు గడిచినా, అయన వారసత్వం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ముఖ్యమైన అంశముగా కొనసాగుతుంది. ఆయన చేసినటువంటి కృషికి చిహ్నం గా తుమ్మలపల్లి కళాక్షేత్రం బయట విగ్రహం ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను. దీనికి అగు ఖర్చు వారి కుటుంబ సభ్యులు భరించగలరు.

**<u>ది.13-06-2025 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

127/127- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 29వ డివిజన్ మధురానగర్ నందు గల షాపింగ్ కాంప్లెక్స్ బిల్డింగ్ – 34.85 మీ X 6.80 మీ = 236.98 చ||మీ అనగా సుమారు 2550.80 చ|| అ|| విస్తీర్ణము గల భవనములు పూర్తిగా శిథిలమై పనికి రాని స్థితిలో ఉన్నదని ఎస్టేట్ ఆఫీసర్ వారు ది.20.05.2025న జరిగినదని తెలియజేసినారు.

పైన తెలుపబడిన భవనములు నిర్మించి 45 సంవత్సరములు పైబడినందున పూర్తిగా శిథిలమై మరమ్మత్తులకు పనికి రాదు మరియు ప్రమాదములు జరుగకుండా సదరు భవనమును తొలగించవలసిన ఆవశ్యకత వున్నది.

కావున, ఓపెన్ ఆక్షన్ పద్ధతి ద్వారా సదరు భవనమును పడగొట్టి శిధిలములను తరలించుకొనిపోవుటకు గాను మరియు రికార్డుల నుండి తొలగించుటకు అనుమతి కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.E11-108809/2024)

128/128- విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యానవన శాఖ విభాగంలో సెంట్రల్ డివైడర్, గ్రీన్ బెల్టులు మరియు పచ్చదనం నిర్వహణ కొరకు APCOS అవుట్ సోర్సింగ్ వర్కర్లు 239 మందిని కౌన్సిలు తీర్మానము నెం. MC/2023-2024/518, తేది.30.01.2024 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుచున్నది.

ప్రస్తుతము విజయవాడ నగర పాలక సంస్థ యందు అవుట్ సోర్సింగ్ వర్కర్లు APCOS ద్వారా 239 మంది విధులు నిర్వహించుచున్నారు. సదరు అవుట్ సోర్సింగ్ వర్కర్లు విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉద్యానవన శాఖలో పనులు (సదరు వర్కర్లు వివిధ పార్కుల నందు పాదులు చేయుట, కలుపు మొక్కలు తీయుట, 103 మరియు PGRS ఫిర్యాదులను పూర్తి చేయుట అవసరమైన చోట్ల చెట్ల కొమ్మలు తొలగించుట, క్రొత్త పార్కులను, గ్రీన్ బెల్టులను, సెంట్రల్ డివైడర్ అభివృద్ధి చేయుట, తోట పనులు, నర్సరీలలో మొక్కలు పెంచుట, ఊడ్చుట, చెత్త ఎత్తుట మొదలగు పనులు) చేయుటకు గాను 239 ఔట్సోర్సింగ్ వర్కర్లను ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ ఔట్ సోర్స్డ్ సర్వీసెస్ (APCOS) నందు పొందు పరచి వారి నియమ నిబంధనలకు లోబడి ఉద్యానవన శాఖ నందలి పనులను నిర్వ హించడం జరుగుచున్నది.

విజయవాడ నగర పాలక సంస్థ, ఉద్యానవన శాఖ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 239 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.7, తేది.17-01-2022 ప్రకారము, ఒక వర్కరుకు ఒక నెలకు రూ.15,000/- లు చొప్పున వేతనములను మరియు APCOS మరియు ప్రభుత్వము వారి నిబంధనల ప్రకారము చెల్లించబడు వేతనముపై ESI- 3.25% + EPF-13% యాజమాన్యపు వాటాను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లింపులు చేయబడుచున్నవి.

కావున, విజయవాడ నగర పాలక సంస్థ నందు APCOS ద్వారా నియామకము చేయబడిన 239 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లను మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఉద్యానవన శాఖ నందు విధులను నిర్వహించుటకు, కొనసాగించుటకుగాను అందుకు అగు వ్యయము 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు వేతనములు చెల్లింపుల క్రింద రూ.5.10 కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రొవిజన్ గా చూపబడినదని తెలుపుచూ విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించుటకు అనుమతి కోరుచూ కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.H1 – 127725/2015)

129/129- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 1వ డివిజన్ గుణదల ప్రాంతం రామవరప్పాడు ఫ్లైఓవర్ కింద గల రైవస్ కాలువ, ఏలూరు కాలువ మరియు బుడమేరు కాలువ కట్టలు ఖాళీ స్థలాలు అయినందున, నిరుపయోగంగా ఉండి అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారడం చేత సదరు ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఫ్లోరింగ్ వేసి అభివృద్ధి పనులు చేపట్టడం వలన చుట్టుపక్కల గల ప్రజలు చిన్న చిన్న ఫంక్షన్ లు చేస్కోవడానికి అనువుగా మార్చబడును. కావున సదరు రామవరప్పాడు ఫ్లై ఓవర్ కింద గల రైవస్ కాలువ, ఏలూరు కాలువ మరియు బుడమేరు కాలువ కట్టల ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఫ్లోరింగ్ వేసి అభివృద్ధి పనులు చేపట్టవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు రామవరప్పాడు ఫ్లైఓవర్ కింద గల రైవస్ కాలువ, ఏలూరు కాలువ మరియు బుడమేరు కాలువ కట్టలు ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, ఫ్లోరింగ్ వేసి అభివృద్ధి పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.70.26 లక్షలతో అంచనాలను తయారు చేయుటమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing fencing, flooring and improvements under Ramavarappadu fly over at Ryvas Canal, Eluru Canal and Budameru Canal bunds in Gunadala, 1st Division in Works Division-II. | 70.26 |

కావున, పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-104603/2025).

130/130- విజయవాడ నగరపాలక సంస్థ - 31వ డివిజన్ ప్రాంత ప్రజల అభ్యర్ధనను అనుసరించి ఆ ప్రాంతములో సగర కమ్యూనిటీ భవనమును నిర్మించవలసినదిగా సగర కమ్యూనిటీ ప్రజలు కోరియున్నారు.

| S. No. | Name of work | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Sagara Community Hall in 31st Division Works Division-II area | 74.32 |

అందుపై సదరు ప్రాంతములో సగర కమ్యూనిటీ భవనము, ఎలక్ట్రిఫికేషన్, నీటి సరఫరా సౌకర్యములతో భవన నిర్మాణమునకు గాను 2024-25 SSR ననుసరించి తయారు చేయబడిన అంచనా విలువ రూ.74.32 లక్షలు సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.
(Rc.E11-109638/2025)

131/131- విజయవాడ నగరపాలక సంస్థ - 33వ డివిజన్ సత్యనారాయణ పురం ప్రాంత ప్రజల అభ్యర్ధనను అనుసరించి GS రాజు రోడ్ దమ్మలపాటి రామారావు కాంప్లెక్స్ మరియు వాసవీ కళ్యాణ మండపం ప్రక్కన గల ప్రాంతములో ఒక కమ్యూనిటీ భవనమును నిర్మించవలసినదిగా ఈ ప్రాంత ప్రజలు కోరియున్నారు.

| S. No. | Name of work | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Community Hall at GS Raju road beside Vasavi Kalyanamandapam in Satyanarayanapuram, 33rd Division | 84.79 |

అందుపై సదరు ప్రాంతములో ఒక కమ్యూనిటీ భవనము, ఎలక్ట్రిఫికేషన్, నీటి సరఫరా సౌకర్యములతో భవన నిర్మాణమునకు గాను 2024-25 SSR ననుసరించి తయారు చేయబడిన అంచనా విలువ రూ.84.79 లక్షలు సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.
(Rc.E11-109636/2025)

132/132- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 58 వ డివిజన్ సింగ్ నగర్ నందు గల అంగన్ వాడీ స్కూలు బిల్డింగ్ – 17.65 మీ. X 9.65 మీ. = 170.32 చ.మీ., అనగా షుమారు 1833.00 చ.అ. విస్తీర్ణము గల భవనము పూర్తిగా శిథిలమై పనికి రాని స్థితిలో ఉన్నదని అంగన్ వాడీ ప్రీ స్కూల్ టీచర్లు తెలియజేసినారు.

సదరు భవనము పూర్తిగా శిధిలమై మరమ్మత్తులకు కూడా పనికి రాని విధముగా పాడైపోయి ఉన్నది. అంగన్ వాడి స్కూల్ నిర్వహించుటకు అనువుగా లేని కారణముగా మరియు ప్రమాదములు జరగకుండా నివారించుటకు సదరు స్కూలు సెంటర్ పిల్లలను వేరే అంగన్ వాడీ స్కూలులో సర్దుబాటుచేసి ప్రస్తుతం స్కూల్ సెంటర్లు నిర్వహించబడుచున్నవి. కానీ ఆ భవనము ఇరుకుగా ఉన్నందున పాడైపోయిన భవనమును పడగొట్టి నూతన భవనమును నిర్మించవలసిఉన్నది.

కావున, ఓపెన్ ఆక్షన్ పద్ధతి ద్వారా పాడైపోయిన భవనమును పడగొట్టి శిధిలములను తరలించుకొనిపోవుటకుగాను మరియు ఆ స్థానములో నూతన అంగన్ వాడి స్కూల్ నిర్మాణమునకు కావలసిన అంచనా మొత్తం రూ 80 .00 లక్షలను నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు కౌన్సిల్ వారిని కోరడమైనది.
(Rc.E11-109712 / 2025)

133/133- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 63వ డివిజన్ తెలుగు తల్లి పార్కు నందు ఇండోర్ షటిల్ కోర్ట్ నిర్మించవలసినదిగా స్థానిక ప్రజలు కోరటమైనది.

పైన పేర్కొనబడిన ఇండోర్ షటిల్ కోర్ట్ నిర్మాణం కొరకు ప్రతిపాదనను రూ.67.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| S. No. | Name of work | Estimated Amount (Rs. In Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Indoor Shuttle Court at Telugu Thalli Park, Ward-63 in Circle-II area. | 67.00 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.67.00 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు కౌన్సిల్ వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III (Parks)-109170/2025)

134/134- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం, 60వ డివిజన్ వాంబే కాలనీ సి-బ్లాక్ నందు గల ఖాళీ స్థలం నందు కమ్యూనిటి హాలు నిర్మాణం చేయమని అక్కడ ప్రజలు కోరివున్నారు. సదరు ప్రజల కోరిక మేరకు 60వ డివిజన్ కార్పోరేటర్ కమ్యూనిటి హాల్ నిర్మాణము చేయమని కౌన్సిల్ నందు ప్రతిపాదించారు. తరువాయి కౌన్సిలు వారు CR NO.60/484 నందు ఆఫీసు రిమార్కులు కోరివున్నారు. సదరు పనిని ప్రజా ప్రయోజనముల దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.150.00 లక్షలకు ఖర్చు అంచనా తయారు చేయబడినది.

| S. No | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Construction of Multi-purpose Community Hall to Open Site of C-Block at Vambay Colony in 60th division. | 150.00 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-109656/2025)

135/135- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ కండ్రిక జంక్షన్ వద్ద కండ్రిక నుంచి మరియు వాటర్ టాంక్ నుంచి వచ్చు డ్రైన్లు కచ్చా డ్రైన్ అగుట వలన కండ్రిక జంక్షన్ నందు చెరువుగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మరియు ప్రమాదకరంగా ఉన్నది మరియు డ్రైన్ నందు గల డ్రైన్ వాటర్ ప్రవాహమునకు అంతరాయము కలుగుచున్నది. దాని వలన వర్షాలు పడిన సమయములో నీరు Back flow ద్వారా లోతట్టు ప్రాంతాలలోకి వెళ్లుచున్నది. కావున, ఈ సమస్యను పరిష్కరించుటకు సదరు డ్రైన్ ను RCC డ్రైన్ గా నిర్మించవలసిన ఆవశ్యకత ఉన్నది.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ. 199.94 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| S. No | ప్రతిపాదిత పని పేరు | అంచనా విలువ (రూ .లక్షలు ) |
|---|---|---|
| 1 | Construction of RCC Drain & Culverts Opp.Kandrika DP Station Pond at Kandrika Junction in 64th Division. | 199.94 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-109559/2025)

136/136- విజయవాడ నగరపాలక సంస్థ పరధిలో సర్కిల్-3 ప్రాంతంలోని Y.V. రావు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌లో 1 No. 150 HP, 2 Nos. 75 HP మరియు 2 Nos. 40 HP డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ మురుగునీటి పంపు సెట్‌లను 2006 సంII లో ఏర్పాటు చేసినారు. ఈ పంపు సెట్లు చాల పాతవి అవ్వడం వలన తరచుగా మరమత్తులకు గురి అగుట వలన నిర్వహణ కష్టతరం అగుచున్నది . అలాగే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగముగా పరీవాహక ప్రాంత గృహాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. స్టేట్ బ్యాంక్ కాలనీ-1 & 2, మొగల్రాజపురం, జమ్మీ చెట్టు సెంటర్, అశోక్ నగర్, పకీర్ గూడెం, టీచర్స్ కాలనీ, నిర్మల కాన్వెంట్, PVP రోడ్ మరియు ఫిల్మ్ కాలనీ మొదలైన ఏరియాలు అన్నీ Y.V. రావు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ క్రిందకు వచ్చును.

దీనిపై ఉన్నత అధికారులు ఆదేశాల ప్రకారం Y.V. రావు DP స్టేషన్‌లో పాత మోటార్ల స్థానంలో కొత్త మోటార్లను 2 Nos. 50 HP సబ్‌మెర్సిబుల్ డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ పంపు సెట్‌లు మరియు 2 Nos. 100 HP, 1 No. 200 HP నాన్-క్లాగ్ సబ్-మెర్సిబుల్ పంపు సెట్‌ల ఏర్పాటుకు ప్రస్తుత SSR ఆధారంగా NAC @ 0.1%, GST @ 18%, QC ఛార్జీలు @ 0.181% మరియు Qc @ 18% పై GST కలుపుకొని తయారు చేసిన అంచనాలు రూ.1,49,30,000/-లుగా వచ్చిన మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-105540/2025).

137/137- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-3 ప్రాంతంలోని చలసాని నగర్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌లో 1 No. 120 HP, 2 Nos. 60 HP మరియు 2 Nos. 30 HP డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ మురుగు నీటి పంపు సెట్‌లను 2010 సంII లో ఏర్పాటు చేసినారు. ఈ పంపు సెట్లు చాల పాతవి అవ్వడం వలన తరచుగా మరమత్తులకు గురి అగుట వలన నిర్వహణ కష్టతరం అగుచున్నది . అలాగే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో బాగముగా పరీవాహక ప్రాంత గృహాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. చలసాని నగర్, రాణి గారి తోట మరియు రామలింగేశ్వర నగర్ మొదలైన ఏరియాలు అన్ని చలసాని నగర్ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ క్రిందకు వచ్చును.

దీనిపై ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం చలసాని నగర్ DP స్టేషన్‌లో పాత మోటార్ల స్థానంలో కొత్త మోటార్లను 2 Nos. 40 HP సబ్-మెర్సిబుల్ డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ పంపు సెట్‌లు మరియు 2 Nos. 80 HP, 1 No. 150 HP నాన్-క్లాగ్ సబ్-మెర్సిబుల్ పంపు సెట్‌ల ఏర్పాటుకు ప్రస్తుత SSR ఆధారంగా NAC @ 0.1%, GST @ 18%, QC ఛార్జీలు @ 0.181% మరియు Qc @ 18% పై GST కలుపుకొని తయారు చేసిన అంచనాలు రూ.1,21,40,000/-లుగా వచ్చిన మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3- 105538/2025)

138/138- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 24వ డివిజన్ లోని గరిమెల్ల నాగిరెడ్డి వీధి SC ప్రాంతంలో 200 mm. డయా SWG అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైన్ ల పనులకు రూ.17.41 లక్షలతో అంచనాలు తయారు చేయగా సి.యమ్.డి.ఎఫ్. (CMDF) గ్రాంట్ నందు ఆమోదము పొందగా e-procurement నందు టెండర్ ప్రక్రియ ద్వారా శ్రీ వేముల వీరాస్వామి, రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ కు ఫైల్ నెం.Rc.E11-103191/2023 ద్వారా తేది: 13.04.2023న వర్క్ ఆర్డర్ యివ్వడము జరిగినది.

సదరు కాంట్రాక్టర్ సి.యమ్.డి.ఎఫ్. (CMDF) గ్రాంట్ లోనే పనిని ప్రారంభించి మే, 2023 నాటికి పూర్తి చేసియున్నారు. కానీ సి.యమ్.డి.ఎఫ్. (CMDF) గ్రాంట్ నందు నిధులు లేని కారణం వలన కాంట్రాక్టర్ నకు ఇప్పటి వరకు రావలసిన పేమెంట్ రూ.12,87,231.00 విడుదల చేయలేదు మరియు తేది: 25.02.2024 వ తేదీన కాంట్రాక్టర్ల సమావేశములో కమీషనర్ గారు సి.యమ్.డి.ఎఫ్. (CMDF) గ్రాంట్ నందు నిధులు లేని కారణం చేత సదరు పనిని విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు ఆదేశములు యివ్వడం జరిగినది. సదరు కాంట్రాక్టర్ కు పేమెంట్ రాని కారణంగా గౌరవ హై కోర్ట్ వారు రిట్ పిటీషన్ నెం.16417/2024 దాఖలు చేయగా 2 నెలల లోపు పేమెంట్ ఇవ్వవలసినదిగా కమీషనర్ గారిని ఆదేశించియున్నారు. తరువాత, కాంట్రాక్టర్ గారు పేమెంట్ రాని కారణంగా C.C.No.172/2025 నందు కంటెంప్ట్ కేసు వేసియున్నారు. మరియు గౌరవ హై కోర్ట్ ఆర్డర్ ప్రకారం సదరు కాంట్రాక్టర్ పనికి సంబంధించి అన్ని ఫార్మాలిటీస్ ని పూర్తి చేసి డబ్బు చెల్లించవలసినదిగా తీర్పు యివ్వడం జరిగినది. ది.25.04.2025న సదరు పనికి కాంట్రాక్టర్ నకు చెల్లింపు కొరకు రాష్ట్ర ప్రభుత్వము వారికి బడ్జెట్ రిలీజ్ కొరకు కోరడమైనది.

మరియు సదరు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన యెడల నగరపాలక సంస్థకు జమ చేయబడును. కావున, సదరు పనిని విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి రూ.14,43,794/-లు మంజూరు చేయుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.E11-103191/2023).

139/139- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో సర్కిల్ -1 నందు మంచి నీటి సరఫరా నిర్వహణ యందు మొత్తము 39 మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్స్ కలవు. వాటి నిర్వహణ కొరకు మొత్తము 68 మంది పని చేయుచున్నారు. కాని ప్రతి మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్ నందు 8 గంII చొప్పున 3 షిఫ్ట్ లలో పని చేయుటకు 111 మంది అవసరము అగును.

పై సూచిక ది.30-12-2024 న అసోసియేషన్ వారు 3 shifts కు బదులుగా మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్స్ వద్ద 12 గంll ల చొప్పున ఇద్దరు మాత్రమే నిర్వహణ కొరకు పని చేయుచున్నారని అందువలన తీవ్ర వత్తిడికి, అనారోగ్యమునకు గురి అగుచున్నందున, నిబంధనల ప్రకారము 2 shifts కు బదులు, 3 shifts గా వర్కర్స్ ను నియమించవలసినదిగా కోరియున్నారు.

మొత్తము 39 మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్స్ 3 shifts ప్రకారము నిర్వహించుటకు మొత్తము 111 మంది అవసరమగుట వలన 68 మంది మాత్రమే పని చేయుట వలన ఇంకను 43 మంది అదనముగా అవసరమగును.

కావున, కమీషనరు గారి ఆదేశముల మేరకు నగరపాలక సంస్థ విజయవాడ సర్కిల్ -1 నందు ఉన్నటువంటి 39 మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్స్ నిర్వహణ కొరకు 43 మంది సిబ్బంది కొరకు తయారు చేయబడిన అంచనా మొత్తము రూ.106.00 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ విధుల నుండి మంజూరు చేయుటకు మరియు టెండర్ విధానము ద్వారా నిర్వహణ చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరటమైనది.
(Rc.E6-109598/2025).

140/140- విజయవాడ నగరపాలక సంస్థ నందు మ్యాంగో మార్కెట్ నుండి ఆంజనేయస్వామి గుడి వరకు అధిక ట్రాఫిక్ మరియూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల రోడ్డు పాడైనది, 34వ డివిజన్ కార్పొరేటర్ గారి వినతి మేరకు పై అధికారులు BT Layer వేయాల్సింది గా ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.87,00,000/- (ఎనభై ఏడు లక్షల రూపాయలు) వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 34th డివిజన్ సి.కె. రెడ్డి మెయిన్ రోడ్ కి బీ.టి లేయర్ కొరకు (మ్యాంగో మార్కెట్ నుండి ఆంజనేయస్వామి గుడి వరకు) 1113.7 మీటర్లు, వెడల్పు 24 మీటర్లు. | 87.00 |
| | మొత్తము | 87.00 |

అంచనా విలువ రూ.87,00,000/- (యనభై ఏడు లక్షల రూపాయలు) విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-109597/2025)

141/141- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్ -1 పరిధిలోని 40వ డివిజన్ నందు డాల్ఫిన్ బార్ రోడ్డు సి.సి. రోడ్డు మరియు డ్రైన్లు నిర్మించవలసినదిగా గౌరవ 40వ డివిజన్ కార్పొరేటర్ గారు లేఖ ద్వారా కోరియున్నారు .

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.52,18,000/-లు వచ్చి యున్నది.

| Sl. No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 40వ డివిజన్ నందు డాల్ఫిన్ బార్ రోడ్డు సి.సి. రోడ్డు మరియు డ్రైన్లు నిర్మించుట<br>సి.సి. రోడ్డు పొడవు: 395.00 mt.<br>వెడల్పు : 5.50 mt. | 52.18 |
| | మొత్తము | 52.18 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.52,18,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు అనుమతి కొరకు గౌరవ కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-109407/2025)

142/142- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్ -1 పరిధిలోని 45వ డివిజన్ నందు గల జోజి నగర్ చివరి నాలుగు రోడ్లు మరియు మిధిలా నగర్ మెయిన్ రోడ్డు ఎత్తు పెంచవలసినదిగా 45వ డివిజన్ కార్పోరేటర్ గారు కౌన్సిల్ నందు కోరియున్నారు (C.R. No.MC/2024-25/652, dt.25.03.2025).

కావున, అధికారుల అదేశాల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా, SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.61,12,000/-లు వచ్చియున్నది.

| Sl. No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 45వ డివిజన్ నందు గల జోజి నగర్ చివరి నాలుగు రోడ్లు మరియు మిధిలా నగర్ మెయిన్ రోడ్డు ఎత్తు పెంచుట గురించి.<br>రోడ్డు పొడవు: 433.00 mt. | 61.12 |
| | మొత్తము | 61.12 |

సదరు ఖర్చును అనగా రూ.61,12,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-106958/2025)

143/143- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్ – 3 నందు మంచి నీటి సరఫరా నిర్వహణ యందు మొత్తము 16 మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్స్ కలవు. వాటి నిర్వహణ కొరకు మొత్తము 22 మంది పని చేయుచున్నారు. కాని ప్రతి మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్ నందు 8 గంII చొప్పున 3 షిఫ్ట్ లలో పని చేయుటకు 48 మంది అవసరము అగును.

పై సూచిక ది.30-12-2024 న అసోసియేషన్ వారు 3 shifts కు బదులుగా మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్స్ వద్ద 12 గంII ల చొప్పున ఇద్దరు మాత్రమే నిర్వహణ కొరకు పని చేయుచున్నారని అందువలన తీవ్ర వత్తిడికి, అనారోగ్యమునకు గురి అగుచున్నందున, నిబంధనల ప్రకారము 2 shifts కు బదులు 3 shifts గా వర్కర్స్ ను నియమించవలసినదిగా కోరియున్నారు.

మొత్తము 16 మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్స్ 3 shifts ప్రకారము నిర్వహించుటకు మొత్తము 48 మంది అవసరమగుట వలన 22 మాత్రమే పని చేయుట వలన ఇంకను 26 మంది అదనముగా అవసరమగును.

కావున కమీషనరు గారి ఆదేశముల మేరకు నగరపాలక సంస్థ విజయవాడ సర్కిల్ – 3 నందు ఉన్నటువంటి 16 మంచి నీటి సరఫరా పంపింగ్ స్టేషన్స్ నిర్వహణ కొరకు 26 మంది సిబ్బంది కొరకు తయారు చేయబడిన అంచనా మొత్తము రూ.64.10 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ విధుల నుండి మంజూరు చేయుటకు మరియు టెండర్ విధానము ద్వారా నిర్వహణ చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరటమైనది.
(Rc.E4-109726/2025).

144/144- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో, 2016-17లో ఇరిగేషన్ శాఖ నిర్మించిన రిటైనింగ్ వాల్ + 20.14 మీటర్ల ఎత్తులో ఉంది. అయితే, 2012-13లో 20 MLD STP ప్రాంగణంలో వరద నీరు ప్రవేశించకుండా నివారించేందుకు విజయవాడ నగర పాలక సంస్థ నిర్మించిన రిటైనింగ్ వాల్ +18.34 మీటర్ల ఎత్తుతో మాత్రమే ఉంది. ఈ గోడ యనమలకుదురు సరిహద్దు నుండి రుద్రభూమి వరకు నిర్మించబడినది.

2024 ఆగస్టులో వచ్చిన భారీ వరదల కారణంగా ప్రకాశం బ్యారేజి నుండి 11.47 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదలైంది. వరద నీరు +20.0 మీటర్ల ఎత్తు వరకు చేరుకొని ఈ గ్యాప్ ద్వారా STP ప్రాంగణంలోకి ప్రవేశించి, మొత్తం 15వ డివిజన్ వరద ముంపునకు గురి అయినది.

ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, యనమలకుదురు సరిహద్దు నుండి రుద్రభూమి వరకు ఉన్న ప్రస్తుత రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచుటకు అంచనా తయారు చేయడమైనది. ఈ అంచనా ప్రకారం, ప్రస్తుత గోడను +18.34 మీటర్ల నుండి +20.14 మీటర్ల వరకు 1.80 మీటర్ల ఎత్తు పెంచి RCC గోడను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించబడింది.

| S. No. | Div. No. | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 15 | Raising of Existing RCC Retaining Wall (+ 18.34 + 20.14 mts) from Yenamalakuduru border to Rudhrabhoomi wall in 15th division. | 160.97 |
| **Total** | | | **160.97** |

కావున, పైన తెలిపిన పనికి అంచనా రూ.1,60,97,000/-లతో విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e-procurement పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E4-109646/2025)

145/145- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం సర్కిల్-3 పరిధిలోని అవుట్ సోర్సింగ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజి వర్కర్ గా పనిచేయుచున్న శ్రీ మేడ మణిక్యాలరావు, జక్రియ వీధి బాడవపేట నందు డ్రైనేజి Manhole క్లియర్ చేయుచుండగా ప్రమాదవశాత్తు అందులో పది మరణించినారు. సదరు సంఘటన ది.15.07.2023 సాయంత్రం జరిగినది.

మాన్యువల్ స్కావెంజింగ్ పనిలో అణగారిన మరియు అట్టడుగున వర్గాలను నియమించుకొనుట కారణంపై శ్రీ టుటిక దాలయ్య ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) WP (PIL) No.88/2024 దాఖలు చేసియున్నారు. ది.15.07.2023 న విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ లో Manhole శుభ్రం చేస్తున్నపుడు జరిగిన మరణం గురించి అయన ప్రముఖముగా ప్రస్తావించియున్నారు.

సదరు పిల్ పై గౌరవనీయ హై కోర్ట్ వారి ఉత్తర్వులు ది.23.04.2025 నందు (Rs.30.00 lakhs is the compensation as per directions of the Apex Court Balram Singh Vs. Union of India and others, 2023 SCC Online SC 1386) పరిహారంగా రూ.30,00,000/-లు ప్రయోజనాలను పొందేందుకు అర్హత వుందని పేర్కొంది. గతంలో ది.17.08.2023న రూ.10,00,000/-లు చెల్లించినందున మిగిలిన మొత్తం రూ.20,00,000/-లు మరణించిన వ్యక్తి భార్య కు ఒక నెలలోపు అనగా ది.22.05.2025 లోపు చెల్లించాలని ఆదేశించియున్నారు.

సదరు ఆదేశాల ప్రకారం శ్రీమతి మేడ యశోద, W/o.మేడ మణిక్యాల రావు గారికి అదనపు ఎక్స్-గ్రేషియా క్రింద రూ.20,00,000/-లు (అక్షరాల ఇరవై లక్షల రూపాయలు) కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ది.09.05.2025న చెల్లించుట జరిగినది.

కావున, ఆఫీస్ వారు తీసుకున్న సదరు చర్యను ర్యాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు తయారు చేసిన ప్రియాంబులు కౌన్సిల్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.EE-3/112472/2023).

146/146- విజయవాడ నగరపాలక సంస్థ, వర్క్స్ డివిజన్ – 3 పరిధిలో పాత 21వ డివిజన్ నందు JNNURM నిధులలో పూర్తి అయిన పని "Providing and laying and jointing of 400mm dia to 200mm dia HDPE distribution line from Governorpeta Reservoir to Police Control room in South and north side on M.G.Road (Reach-I) (File No.Rc.EE3-29974/2006)" నకు సంబంధించిన సదరు కాంట్రాక్టు సంస్థ వారు అయిన M/s. Jain Irrigation Systems Ltd., Hyderabad వారు పూర్తి అయిన తాలూకా రూ.12,72,110/-లను తమకు విజయవాడ నగరపాలక సంస్థ వారు చెల్లించలేదని సదరు మొత్తమును చెల్లించవలసినదిగా గౌరవ హై కోర్ట్ వారిని ఆశ్రయించినారు.

తదుపరి తెలియజేయునది ఏమనగా సదరు పనిని కేంద్ర ప్రభుత్వము వారు JNNURM స్కీం ద్వారా కేటాయించిన నిదులలో చేపట్టటమైనది. సదరు స్కీమును కేంద్ర ప్రభుత్వము వారు 2016-17 ఆర్థిక సంవత్సరము నుండి ముగించినందున సదరు స్కీం క్రింద వున్న నిధులు కేయించుటకు వీలు పడదని స్పెషల్ చీఫ్ సెక్రటరీ, MA & UD Department వారు మెమో నెం.1963235/UBS/2023, Dt.24.02.2023 నందు తెలుపుతూ స్కీం క్రింద అవసరమగు మొత్తమును స్థానిక సంస్థ యొక్క సాధారణ నిధుల నుండి భరించవలసినదిగా సూచించియున్నారు.

ఈ వర్క్ నకు మొత్తము అయిన పని విలువ రూ.43,67,000/-లు, 1 మరియు 2వ పార్ట్ బిల్ ద్వారా రూ.30,06,779/- including Statutory ప్రొవిజన్స్ చెల్లించుట జరిగినది. యింకనూ, కాంట్రాక్టర్ కు రూ.12,72,110/- మరియు Statutory Provisions రూ.87,643/-తో కలిపి ఫైనల్ బిల్లు చెల్లించుటకు మొత్తము రూ.13,59,800/-లు చెల్లింపు చేయవలసి వున్నది.

అందుపై W.P. No.29407/2024 నందు గౌరవ హై కోర్ట్ వారు జారీ చేసిన ఉత్తర్వులు మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ, MA & UD వారి సూచనల మేరకు M/s. Jain Irrigation Systems Ltd., Hyderabad వారికి ఫైనల్ బిల్లు చెల్లించుటకు కావలసిన మొత్తము రూ.13,59,800/-లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకుగాను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (Rc.EE.III-29974/2006)

147/147- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మురుగు నీటి నిర్వహణ యందు మొత్తము 42 డ్రైనేజి పంపింగ్ స్టేషన్స్ కలవు. వాటి నిర్వహణ కొరకు మొత్తము 98 మంది పనిచేయుచున్నారు. కానీ ప్రతి డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నందు 8 గంటల చొప్పున 3 షిఫ్ట్ లలో పనిచేయుటకు 147 మంది అవసరము అగును.

పై సూచికలో ది.30.12.2024న అసోసియేషన్ వారు 3 shifts కు బదులుగా డ్రైనేజి పంపింగ్ స్టేషన్స్ వద్ద 12 గంటల చొప్పున ఇద్దరు మాత్రమే నిర్వహణ కొరకు పనిచేయుచున్నారని అందువలన తీవ్ర వత్తిడికి, అనారోగ్యమునకు గురి అగుచున్నందున నిబంధనల ప్రకారము 2 shifts కు బదులు 3 shifts గా వర్కర్స్ ను నియమించవలసినదిగా కోరియున్నారు.

మొత్తము 42 డ్రైనేజి పంపింగ్ స్టేషన్స్ 3 shifts ప్రకారము నిర్వహించుటకు మొత్తము 147 మంది అవసరమగుట వలన 98 మంది మాత్రమే పనిచేయుట వలన యింకనూ 49 మంది అదనముగా అవసరమగును.

కావున, కమీషనర్ గారి అదేశముల మేరకు నగరపాలక సంస్థ విజయవాడ నందు 3 సర్కిల్స్ నందు ఉన్నటువంటి 42 డ్రైనేజి పంపింగ్ స్టేషన్స్ నిర్వహణ కొరకు తయారు చేయబడిన అంచనా మొత్తము రూ.1,20,80,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు టెండర్ విధానము ద్వారా నిర్వహణ చేపట్టుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరటమైనది.
(Rc.E9-109057/2025)

148/148- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పడవల రేవు రైవస్ కాలువ ఒడ్డున ఇంటేక్ వెల్ వద్ద 3 నెంబర్లు 425 HP వర్టికల్ టర్బైన్ పంప్ సెట్ లు, VFD ప్యానల్ లు, 950 KVA Transformer, ACB మరియు HT LBS లను 11 సం.ముల క్రితం ఏర్పాటు చేసినారు. ఈ ఇంటేక్ వెల్ గంగిరెద్దుల దిబ్బ కొండ వద్ద వున్న 46 MLD వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు ముడి నీటిని పంపింగ్ చేసి మొత్తం తూర్పు నియోజకవర్గానికి, ఎక్కువ భాగము కొండ ప్రాంతమునకు నీటి సరఫరా జరుగుచున్నది. ప్రస్తుతం చెప్పబడిన 3 పంపు సెట్లలో ఒకటి నీటిని చాలా తక్కువగా విడుదల చేస్తుంది. అలాగే నిరంతరాయం మరమ్మత్తులకు గురి అగుచున్నది. దీని వలన నీటి సరఫరా లో వేసవి కాలము మరియు యితర సమయంలో కూడా సమస్యలు వచ్చుచున్నవి. ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు, చీఫ్ ఇంజనీర్ వారు మరియు ఉన్నతాధికారుల తనిఖీ లో భాగముగా గుణదల వద్ద వున్న పడవల రేవు ఇంటేక్ వెల్ లో కొత్త మోటారు మరియు పంపు సెట్ ను వెంటనే మార్చాలని ఆదేశించియున్నారు.

దీనిపై ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారం గుణదల, పడవల రేవు వద్ద ఇంటేక్ వెల్ లో స్టాండ్ బై కోసం 355 KW / 476 HP స్క్విరెల్ కేజ్ ఇండక్షన్ మోటార్ తయారీ, డిజైన్ సరఫరా మరియు నిర్మాణం కోసం అన్ని పన్నులతో కలుపుకొని తయారు చేసిన అంచనాలు రూ.1,24,60,000/-లుగా వచ్చిన మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి వెచ్చించుటకు పరిపాలన అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.E4-106051/2025)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

149/149- గౌరవ మిషన్ డైరెక్టర్, మెప్మా, తాడేపల్లి వారి సూచనల మేరకు "తృప్తి క్యాంటీన్లు" స్థాపించడానికి లబ్దిదారులను గుర్తించవలసియున్నది. ఆహార ప్రాసెసింగ్ రంగంలో వ్యవస్థాపక అవకాశాలను అందించడం ద్వారా మహిళా స్వయం సహాయక బృందాల (SHG) సభ్యులకు సాధికారత కల్పించడం లక్ష్యంగా "తృప్తి క్యాంటీన్లు" స్థాపించడం జరుగుచున్నది. ఈ పైలట్ ప్రాజెక్ట్ విశాఖపట్నం, విజయవాడ మరియు నెల్లూరు నగరాల్లో అమలు చేయబడుతుంది. ప్రతి ULB స్వయం సహాయక బృందాలచే నిర్వహించబడే ప్రతి యూనిట్‌తో 20 "తృప్తి క్యాంటీన్లు" ఏర్పాటు చేయవలసియున్నది. అందుకు గాను ది చీఫ్ సిటీ ప్లానర్ వారిని యు.ఓ.నోటు ద్వారా తృప్తి క్యాంటీన్ల ఏర్పాటు కొరకు భూమి వివరాలను ఇవ్వాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి)వారు ప్రతిపాదన పంపడము జరిగినది.

చీఫ్ సిటీ ప్లానర్ గారు విజయవాడ నగరపరిధిలో గల 4 ప్రదేశములు అనగా 1) BRTS రోడ్డు, HCG హాస్పిటల్ దగ్గర 2) పంజా సెంటర్, పాదిఖాన ఎదురు, వన్ టౌన్ 3) సిద్ధార్థ కాలేజీ రోడ్డు, మొఘలరాజపురం 4) D-Mart ఎదురు, అరండల్ పేట నందు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా "తృప్తి క్యాంటీన్లు" ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వడము జరిగినది.

కావున చీఫ్ సిటీ ప్లానర్ గారి సూచనల ప్రకారము పై తెలియజేయబడిన 4 ప్రదేశములలో "తృప్తి క్యాంటీన్లు" ఏర్పాటు చేయుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.No.U4-106319/2025)

150/150- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలో 2364 కి.మీ. అవసరమగు Storm Water Drains కు గాను ప్రస్తుతము 1267 కి.మీ. నిర్మాణము కాబడినది. మరియు గతములో L&T వారు చేపట్టిన Storm Water Drains నందు కూడా 182 కి.మీ. ఖాళీలు ఉండి ఉండుటవలన మరియు సరైన Disposal Drains సరిపడినంత ఉండక పోవుట వలన తీవ్ర వర్షపాతము వచ్చినప్పుడు పలు ప్రాంతములలో నీరు నిలువ ఉండి ముంపుకు గురి అగుచున్నది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు Storm Water net work నందు మిగిలియున్న అన్ని పనులు పూర్తి చేయుటకు ముంపు నివారించుటకు DPR లు సిద్ధము చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

అందుపై Executive Authority వారి ఆదేశముల మేరకు Comprehensive Storm Water Drain Network Improvement Plan DPR తయారు చేయించి Consultancy Services కొరకు RFP e-procurement విధానములో ది:15-11-2024 న టెండరు పిలుచుట జరిగినది.

అందుపై 10-01-2025 నందు టెండరు ఓపెన్ చేయగా ఈ క్రింద తెలిపిన సంస్థల వారు పాల్గొనియున్నారు.

M/s. NCPE Infrastructure India Pvt Ltd, Hyderabad,
M/s. Green Design and Engineering Services Private Limited, Surat,
M/s. Voyants Solutions Pvt Ltd, Hyderabad,
M/s. Venkateswara Enterprises, Pune and
M/s. WAPCOS Limited, Hyderabad

అందు 3 సంస్థల వారు అర్హత పొందియున్నారు వారి Financial Bid Open చేయగా ఈ క్రింది విధముగా టెండరు Quote చేసియున్నారు.

